


## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 21, మే 2023 16 పేజీలు




2లో...

## దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎర్రజెండాది కీలకపాత్ర

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**మునుగోడు, మే 20 ప్రభాతవార్త**

దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎర్రజెండా పార్టీ కీలకపాత్ర పోషించే రోజులు వచ్చాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొందు నర్సింహ స్మారక కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజా ఉద్యమాలే కేంద్రంగా పనిచేయాలని, ఎర్ర జెండా పార్టీ పట్ల భక్తితో ఈ చిన్న గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఎర్రజెండా పార్టీ పేదల



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై.. దృష్టి

**నడిగూడెం, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. 2022-23 విద్యా సంవత్సరంలో పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేసింది. రెండు జతల యూనిఫామ్‌ను పంపిణీ చేసింది. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి స్నాక్స్ అందజేసింది. మన ఊరు - మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడతలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించింది. పాఠశాలలను అభివృద్ధి పరిచే దిశగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో కూడా మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

2లో...

- విద్యార్థులకు ఉచితంగా నోట్, వర్క్‌బుక్స్
- బ్రేక్‌ఫాస్ట్‌గా రాగిజావ
- 9వ తరగతిలో ఆంగ్ల మాధ్యమం
- 2023-24 విద్యా సంవత్సరం నుండి ప్రారంభం



2లో..

## భారీగా గంజాయి పట్టివేత

**-232 కేజీల గంజాయి,రూ.42లక్షల విలువ గల ఫోన్‌లు, వాహనాలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన డీసీపీ రాజేష్‌చంద్ర**

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా.. అరెస్ట్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**

రాత్రి వెళలో తాళం వేసిన ఇళ్లే టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించి వీరి వద్ద నుండి 51తులాల 9 గ్రాముల బంగారం, 34తులాల వెండి, మూడు ద్విచక్రవాహనాలు, 2సెల్‌ఫోన్‌లు,

- 51తులాల 9 గ్రాముల బంగారం, 34తులాల వెండి, మూడు ద్విచక్రవాహనాలు, 2సెల్‌ఫోన్‌లు, 1ట్యాబ్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పి అపూర్వరావు

2లో...



## నిరుపయోగంగా భవనం పట్టించుకోని అధికారులు

2లో...

## కార్యాలయం ఒక చోట - విధుల నిర్వహణ మరో చోట



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం ఫలితంగా పలు పాఠశాలలను మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వ పాఠశాలల పట్ల ఒక వైపు విద్యార్థులకు మరో వైపు తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతున్నారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరంలో మరెన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుంది. ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ విద్యా స వంత్సరం ప్రారంభం కాగానే జూన్‌లో పంపిణీ చేయనున్నారు. జూన్ 1 నుండి 9 వరకు బడిబాట నిర్వహించనున్న నేపథ్యంలో బడిబాటలోనే నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. గతంలో నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ విద్యార్థులే స్వంతంగా కొనుగోలు చేసుకునే వారు. దీంతో పేద విద్యార్థులకు భారమైంది. నోట్‌బుక్స్ ధరలు పెరగడంతో పేద విద్యార్థులు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి. పేద విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు వర్క్‌బుక్స్, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నోట్‌బుక్స్ ఉచితంగా అందజేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా ఇవ్వనున్నారు. 18 కెజిబివి, 9 మోడల్ స్కూల్స్, నాలుగు సోషల్ వెల్ఫేర్, నాలుగు బిసి వెల్ఫేర్, నాలుగు మైనార్టీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో నోట్‌బుక్స్ ఇప్పటికే ఉచితంగా అందజేస్తున్నారు. వర్క్‌బుక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. మొత్తంగా 989 పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులకు నోట్, వర్క్‌బుక్స్ పొందే అవకాశం కలగనుంది. అంతే కాకుండా ఆర్థిక భారం తొలగనుంది. ఇదిలా ఉండగా 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతిలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టనున్నారు. గత విద్యా సంవత్సరం 1 నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టగా వచ్చే విద్యా సంవత్సరం 9వ తరగతిలో కూడా ఇంగ్లీష్ మీడియం అమలు చేయనున్నారు. ఈ మేరకు పాఠ్యపుస్తకాలను ముద్రించి సిద్ధంగా ఉంచారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో పాఠ్య పుస్తకాలు అందజేయనున్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేస్తారు. అంతే కాకుండా వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడుల్లో విద్యార్థులకు పోషకాహారాన్ని అందించేందుకు గాను రాగి జావను బ్రేక్‌ఫాస్ట్‌గా ఇవ్వనున్నారు. సంవత్సరంలో 110 రోజులు రాగిజావను అందిస్తారు. అంటే వారంలో మూడు రోజుల పాటు ఈ జావను పంపిణీ చేయనున్నారు. ఇందులో పీఎం పోషణ అభియాన్ ప్రాజెక్టు ఆమోదిత మండలి(పిఎబి) ఆమోదం కూడా తెలిపింది. కేంద్ర విద్యాశాఖ ఈ నెల 19న పిఎబి మినిట్స్ కూడా విడుదల చేసింది. నిధులు కేటాయించింది.

ఇందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాను వెచ్చించనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడంతో పథకం సమర్థవంతంగా కొనసాగుతుంది. అంతే కాకుండా పీఎంశ్రీ కింద జిల్లాలో 22 పాఠశాలలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.

ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు, బలోపేతానికి ప్రభుత్వం ప్రతి ఏటా నూతన పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాయనడంలో అతిశయోక్తి లేదు.

మన ఊరు - మన బడి పథకం కూడా వచ్చే విద్యా సంవత్సరంలో మరి కొన్ని పాఠశాలలకు వర్తింపజేస్తున్నారు. దీంతో పాఠశాలల్లో సౌకర్యాలు ఒనగూరి విద్యార్థుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి మే 20 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎర్రజెండా కీలకపాత్ర పోషిస్తుంది

**(మొదటి పేజీ తరువాయి..)**

పక్షాన అహర్నిశలు పనిచేస్తుందని తెలియజేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎర్ర జెండా పార్టీ కీలకపాత్ర పోషించిందన్నారు.మతోన్మాద బీజేపి పార్టీని ఓడించిందన్నారు. ఇదే రకమైన పాత్రను భవిష్యత్‌లో పాటిస్తామన్నారు. మతోన్మాద బిజెపిని ఓడించేందుకు దేశవ్యాప్తంగా కలిసివచ్చే లౌకిక పార్టీలతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కలిసొచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తి ఐక్య ఉద్యమాలకు బాటలు వేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని కోరారు. ధరణి పోడు భూములు, ఇతర లోపాలను సరిచేయాలని కోరారు. ఇదే విషయాలను సీపీఎం ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్‌ను పదే పదే కోరడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు కెసిఆర్ ముందుకు రావాలన్నారు. మంత్రివర్గ సమావేశంలో విఆర్ఎలను పర్మినెంట్ చేయడం పట్ల కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా పంచాయితీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి పర్మినెంట్ దిశగా పనిచేయాలన్నారు. స్థలం కలిగిన పేదలకు కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, చాపల మారయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, వర్గాల ముత్యాలు, మిరియాల భరత్, బొందు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరాలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి

**కాటారం, మే 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని శనివారం కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పరశోత్తం రుపాల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహచరులతో కాళేశ్వరం చేరుకున్న మంత్రికి పోలీసులు ప్రోటోకాల్ వందన స్వీకారం చేశారు. ఆలయం ప్రధాన గోపురం వద్దకు రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి గర్భాలయంలోకి ఆహ్వానించారు. నందికి, ధ్వజ స్తంభానికి ప్రణామం చేశారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. కళ్యాణ మండపం వద్ద కేంద్ర మంత్రికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా ధర్మకర్తలు శాలువతో సత్కరించారు. వారివ వెంట బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి ఉన్నారు.

# ముద్దునూరు గ్రామాన్ని సందర్శించిన నిట్ ఉత్తరఖాండ్ విద్యార్థులు

**దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు విధానంను మండలంలోని ముద్దునూరుగ్రామంలో శనివారం నిట్ ఉత్తరఖాండ్ విద్యార్థులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో రైతుల మిర్చి పంటలు వరి ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అజిత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మిర్చికల్లాలు, మిషన్ భగీరథ సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డు, స్మశానవాటిక గ్రామాల్లో అభివృద్ధి సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం పంటల వివరాలను ఉత్తరఖాండ్ విద్యార్థుల బృందం తెలుసుకున్నారు. వ్యవసాయ సాగు పద్ధతుల విధానం రైతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తెలంగాణ అభివృద్ధి సాంస్కృతులను అడిగి తెలుసుకున్నారు.

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి..)**

1ట్యాబ్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి అపూర్వరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో వరస దొంగతనాలు జరుగుతున్న క్రమంలో యస్.పి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల గురించి గాలిస్తూ ఈనెల 15న ఉదయం 6 గంటలకు పానగల్ బైపాస్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ 2టౌన్ సిఐ పియన్‌డి ప్రసాద్, సిసిఎస్ సిఐ జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సిసిఎస్ యస్.ఐ మహేందర్, నల్లగొండ టూ టౌన్ ఎస్‌లు రాజశేఖర్‌రెడ్డి, సైదులు పోలీస్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది విష్ణువర్ధన్ గిరి, రామ్ ప్రసాద్, మోహిన్ పాషా కలిసి నిందితున్ని పట్టుకొని విచారించారు. కనగల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రుద్రాక్ష శ్రీను చెడు వ్యవసనాలకు అలవాటు పడి ఈ దొంగతనాలు చేస్తూ సులువుగా డబ్బు సంపాదిస్తున్నాడు. ఇతనిపై గతంలో రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 50కిపైగా కేసులలో నిందితుడుగా ఉన్నాడు. ఇతని పైన హైద్రాబాద్ కుల్సుంపుర పోలీస్ స్టేషన్ నుండి పి.డి యాక్ట్‌లో జైలుకి వెళ్ళి వచ్చినా తన ప్రవర్తనలో మార్పుకోకుండా నల్లగొండ పట్టణంలో 2టౌన్ 1టౌన్,భువనగిరి, చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం, మహబూబ్‌నగర్, కడప తదితర ప్రాంతాలలో రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతూ సుమారు 18కిపైగా కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఇతనితో పాటు భాస్కర్‌రెడ్డి, అరుణ్‌లు కలిసి దొంగతనాలు చేసేవారు. ప్రధాన నిందితుడు శ్రీను ఇచ్చిన సమాచారం మేరకు భాస్కర్‌రెడ్డి, అరుణ్‌ల గురించి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెతుకుతుండగా ఈనెల 20న నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ బస్‌స్టాండ్ వద్ద పట్టుబడి చేసి విచారించారు.

శ్రీనుతో కలిసి గత రెండు సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలో దొంగతనాలు చేసేవారమని, వాటిని తెలిసిన వారికి తక్కువ ధరకు అమ్ముదంగాని, కుదవ పెట్టడంగాని చేసి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారమని ఒప్పుకున్నారు. నిందితుల నుండి దొంగ సొత్తు కొన్న నలుగురు పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిసిఎస్ డిఎస్‌పి, నల్లగొండ డిఎస్‌పి. వి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో నల్లగొండ 2టౌన్ సిఐ పియన్‌డి ప్రసాద్ , సిసిఎస్ సిఐ జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సిసిఎస్ యస్.ఐ మహేందర్, నల్లగొండ టూటౌన్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సైదులు సిబ్బంది ఎండి. షంషుద్దీన్, శంకర్, బాలకోటి, సిసిఎస్ సిబ్బంది విష్ణువర్ధన్‌గిరి, రామ్‌ప్రసాద్, మోహిన్‌పాషాలను ఎస్‌పి అభినందించారు.

# భారీ స్థాయిలో నిషేధిత గంజాయి పట్టివేత

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

అడ్డగూడూరు పోలీసులు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు రామన్నపేట సీఐ.అడ్డగూడూరు ఎస్సైలు వారి సిబ్బందితో కలిసి తొర్రూర్ - వలిగొండ రోడ్‌లోని చౌళ్ళరామారం ఔట్‌స్కట్స్‌లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తరుణంలో అనుమానాస్పదంగా కనిపించిన ఎంహెచ్ -25 -ఏజే- 3807 అనేనంబర్ గల మహీంద్రబొలేరో ట్రాలీను ఆపి తనిఖీ చేయగా నిషేధిత గంజాయి బయట పడింది. వెంటనే ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం అడ్డగూడూరు తహసీల్దార్ దశరథ సమక్షంలో 114 ప్యాకెట్‌లలో ఉన్న 232 కిలోల బరువు గల గంజాయిని, నాలుగు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అయిన వారిని విచారించారు. ఈ విషయమై శనివారం జరిగిన ప్రాత్రికేయుల డీసీపీ రాజేష్‌చంద్ర మాట్లాడుతూ .. ఏ1 నిందితుడు మహారాష్ట్రకు చెందిన శ్రీరంగ్‌కరాడే, ఏ2, సాగర్ శివాజీ మస్తుద్, ఏ3 సుయాస్ రాందాస్ సర్దే స్నేహితులని గతంలో ఏ1 నిందితుడు డ్రైవర్‌గా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులతో కొద్ది రోజులుగా ఇబ్బందులు పడుతున్నాడని, ఆర్థిక అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి గంజాయిని తెలంగాణ రాష్ట్రం మీదుగా స్మగ్లింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడని, తరువాత అతను అదే విషయాన్ని ఏ2 సాగర్ శివాజీ మస్తుద్‌కు తెలియజేశాడని, ఇద్దరూ



భద్రాచలం, చింతూరు ప్రాంతానికి వెళ్ళి ఏ4 శుక్ర, ఏ5 రాంబాబు నుండి గంజాయిని కొనుగోలు చేసి మహబూబాబాద్, తొర్రూర్, తిరుమలగిరి, అడ్డగూడూరు, భోంగీర్, హైద్రాబాద్ మీదుగా షోల్‌పూర్‌కు తీసుకువెళ్ళారని పేర్కొన్నారు. తరువాత ఏ1, ఏ2, ఏ3, ఏ3కు చెందిన ఒక బొలెరో ట్రాలో ఆటోలో భద్రాచలం తరువాత చింతూరు వెళ్ళి మహీంద్ర బొలేరో ఆటోలో ముగ్గురు కలిసి మొత్తం 232 కిలోల బరువు గల 114 గంజాయిన ప్యాకెట్లను ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఏ4, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏ5 నుండి కొనుగోలు చేసి భద్రాచలం నుండి బయలుదేరి షోలాపూర్ వెళ్ళే క్రమంలో చౌళ్ళరామారం గ్రామం వద్ద గోడౌన్స్ సమీపంలోని చేరుకోగానే పోలీసులు వారిని పట్టుకున్నారు. రాచకొండ పోలీసు కమీషనర్ దేవేందర్‌సింగ్‌చౌహాన్ మార్గదర్శకంలో డీసీపీ భోంగీర్ జోన్ రాజేష్‌చంద్ర, ఎన్.ఉదయ్‌కుమార్‌రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మోతీరాం, సీ.ఐ రామన్నపేట జి.ఉదయ్‌కిరణ్, ఎస్సై అడ్డగూడూరు వారి సిబ్బంది, శ్రీకాంత్‌రెడ్డి మోత్కూరు ఎస్సై, చౌటుప్పల్ ఎస్సై అనిల్, వారి రాచకొండ పోలీసు కమీషనర్ దేవేందర్‌సింగ్ చౌహాన్ సిబ్బందిని అభినందించారు.

# కోర్టులో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

## : ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాజగోపాల్

*కోదాడ రూరల్, మే 20 ప్రభాతవార్త*



కోదాడలో నూతన కోర్టు భవన నిర్మాణానికి అన్ని విధాలా సహకరిస్తామని సూర్యాపేట జిల్లా ప్రిన్సిపల్ జడ్జి రాజగోపాల్ తెలిపారు. శనివారం ఆయన కోదాడ కోర్టును సందర్శించారు. ఆయనకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సా ్వగతం పలికిన న్యాయవాదులు కోర్టులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విన్న వించారు. దీనికి స్పందించిన ఆయన ప్రస్తుత కోర్టు భవనాన్ని, బార్ అసోసియేషన్ రూం, పాత కోర్టు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడలో కోర్టు భవనం నిర్మాణానికి అనుమతులు మంజూరైనందున శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. కోర్టు నిర్మాణాలకు, కోర్టు సిబ్బంది నియామకానికి, ఇతర సమస్యల పరిష్కారానికి, అర్హతల ప్రకారం కోదాడలో ఇతర కోర్టుల ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ఉపా ధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, జాయింట్ సెక్రటరీ తూములూరి సీతారామరాజు, కోశాధికారి జానిపాషా, క్రీడా కార్యదర్శి అర్వపల్లి పవన్, కార్యవర్గ సభ్యులు దొడ్డ శ్రీధర్, చలం, హేమలత, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు చేసుకుంటున్న యువత - ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

*మునగాల, మే 20 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఇటీవల ఇరువురు యువకులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు విద్యా రంగంలో స్థిర పడేందుకు తల్లిదండ్రులకు దూరంగా ఉన్న యువత తొందరపాటు నిర్ణయాలు, చిన్న సమస్యలకు తట్టుకోలేక పెద్ద సమస్యగా భావించుకుని ఆత్మహత్యలకు పాల్పడు తుండడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంత మవుతున్నారు. ఒక్క మండల కేంద్రంలోనే వారం రోజుల వ్యవధిలో ఇద్దరు యువకులు ఆత్మ హత్యకు పాల్పడడంతో వారి తల్లిదండ్రులు ఒక్కసారిగా కుంగిపోయారు. కంటికి రెప్పలా కాపాడుకున్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగారు. చిన్నపాటి సమస్యలు ఇంట్లో చెప్పుకోలేకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. సమస్య ఏదైనప్పటికీ చావే మార్గంగా పెద్ద నిర్ణయాలు తీసుకోవడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా అధైర్యపడడం తమ కొడుకు స్థిరపడతాడనే సమయ ంలో ఇలాంటి ఆత్మహత్యలు చేసు కోవడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. దీంతో తమ పిల్లలను సుదూర ప్రాంతాలకు పంపించిన తల్లిదండ్రులు కూడా వారి పిల్లల విషయంలో బిక్కుబిక్కుమంటూ భయాందోళనకు గురవుతున్నారు. కరోనా సమయంలో కూడా కష్టతరమైనప్పటికీ దూరమున్న పిల్లలకు తగిన జాగ్రత్తలు సూచిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కన్న కలలు ఒక్కసారిగా ఆశలు ఆవిరవడంతో దు:ఖసాగరంలో మునిగారు. ఇప్పటికైనా యువత చిన్నపాటి సమస్యలకు చావే మార్గంగా ఎంచుకోవడాన్ని పలువురు ఆధ్యాపక బృందం, మేధావులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఏదైనా సమస్యను మనోధైర్యంతో ఎదురో ్కవాలని, సమస్యలను అధిగమిస్తూ జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు పోరాటాలు చేయాలని సూచిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా అంకితభావంతో పని చేయాలి

## - ఎంపిపి గూడెపు శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌రూరల్ మే 20 ప్రభాతవార్త*



ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలందేలా అన్ని స్థాయిల్లో అంకితభావంతో కృషి చేయాలని ఎంపిపి గూడెపుశ్రీనివాస్ సూచించారు. శనివారం పిహెచ్‌సి లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అద్యక్షతన జన ఆరోగ్యసమితి మండలస్థాయి సమావేశం జరిగింది. ప్రాథమిక ఆరోగ ్యకేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రా లు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు, ఆస్పత్రుల్లో వైద్యసేవలతీరు, నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హాస్పటల్ డెవలప్‌మెంట్ సొసైటిలు (హెచ్‌డిఎస్)గా కొనసాగిన వాటిని ప్రస్తుతం జనఆరోగ్యసమితిగా వ్యవహారించడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ సబ్‌సెంటర్, పిహెచ్‌సి, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ అన్నిస్థాయిల్లో జన ఆరోగ్యసమితి కమిటీలను ఏర్పాటు జరిగినట్లు నిబంధనలు అనుసరిస్తూ క్రమం తప్పకుండా ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుతున్న వైద్యసేవల తీరును క్షుణ్ణంగా సమీక్షించాలని సూచించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసుకుంటూ సేవలను మెరుగుపరుచుకోవాలని హితవు పలికారు. ప్రతి కే ంద్రంలో సిటిజన్ ్స ఛార్ట్‌ను తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. నీటివసతి, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ సమావేశంలో మండల వైదా ్యధికారి డాక్టర్ సన, ఎండివో శాంతకుమారి, ఎంఈవో సైదానాయక్, డిటి సుధారాణి, ఇంఛార్జ్ సిడిపివో హేమాదేవి, సిహెచ్‌వో వెంకమ్మ, పిహెచ్‌ఎన్‌నూర్జహాన్‌బేగం, హెచ్‌ఈవో ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో రాణించి మండలానికి గుర్తింపు తేవాలి

*దామరచర్ల మే 20 ప్రభాతవార్త*



యువత, విదా ్యర్థులు క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి మండలానికి పేరు తీసుకురావాలని డిసిఎంఎస్ ఉమ్మడిజిల్లాల వైస్ చైర ్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని స్థానిక ఎంపిపి కారా ్యలయంలో సిఎం కప్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని అవకాశాలను అంది పుచ్చుకొని విద్యార్థులు, యువకులు క్రీడలలో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి, రాష్ట్రసా ్థయిలలో పోటీలలో పాల్గొ ని గెలుపొందాలని ఆకాంక్షించారు. గెలుపొందిన విజేతలకు బహుమతుల తోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారని భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలలో ప్రత్యేక రాయితీ ఉంటుందని, ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జానయ్య, ఎంఈవో బాలాజీనాయక్, బిఆర్‌ఎస్ నాయకులు ఎం డి.యూసుఫ్, ఆంగోతు హాతీరాం, ధీరావత్ రవితేజ, సోము సైదిరెడ్డి, బాలసత్యనారాయణ, రాయికింది సైదులు, ఎస్‌కె.నాగుల్‌మీరా, రాంరెడ్డి, బైరం గోపి, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లేపల్లి బంగారు మైసమ్మ వేలంపాటలు వాయిదా, తిరిగి 26న నిర్వహణ

*దామరచర్ల మే 20 ప్రభాతవార్త*

మండలంలో ప్రసిద్ధిగాంచిన కళ్లేపల్లి బంగారు మైసమ్మ ఆలయం వద్ద వివిధ విక్రయాలపై శనివారం జరగనున్నవేలంపాటలు అనివార్యకారణాల వలన రద్దయినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్‌ధీరావత్ భాష్యనాయక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సంవత్సరానికి అమ్మకపు హక్కులపై జరిగే వేలంపాటలనుతిరిగి ఈనెల 26న నిర్వహిస్తామని, ఆసక్తి గలవారు పాల్గొనవలసిందిగా కోరారు.

# గ్రామాల్లో పారిశుద్య పనులు

*నడిగూడెం, మే 20 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ క్రమంలో మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం పారిశుద్య పనులు చేపట్టారు. చెత్తను తొలగించారు. రోడ్లను, మురుగు కాలువలను శుభ్రం చేశారు. పాడుబడ్డ బావులను గుర్తించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించారు. కోదాడ డివిఎల్‌పివో శ్రీరాములు పనులను పరిశీలించారు. ఈ నెల 23 వరకు గ్రామాల్లో పారిశుద్య పనులు కొనసాగించాలని సూచించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల్లో నర్సరీలను, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీవో లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలి

*నడిగూడెం, మే 20 ప్రభాతవార్త*

భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఇప్పటి నుండే ప్రకృతి వ్యవసాయం చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. సిరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మొలుగూరి గోపి శనివారం ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్రను చేపట్టగా ఆమె ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రసాయనాలతో పండించిన పంటలనే ఆహారంగా తీసుకుంటున్నారని దీంతో షుగర్, బిపి, టిబి, క్యాన్సర్ వంటి రోగాల బారిన ప్రజలు పడుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. గోపి చేపట్టిన రైతు చైతన్య యాత్ర విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిఎల్‌పివో శ్రీరాములు, తహసీల్దార్ నాగేశ్వరరావు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, పాటిబండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు.

# అగ్ని ప్రమాదంలో లారీ పాక్షికంగా దగ్ధం

*మునగాల, మే 20 ప్రభాతవార్త*



అగ ్ని ప్రమాదంలో లారీ పాక్షికంగా దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న సిమెంట్ లోడ్ లారీలో ప్రమాదవ శాత్తు ఆకుపాముల శివారు వద్దకు రాగానే మంటలు రావడంతో గుర్తించిన లారీ డ్రైవర్ హుటాహుటిన మంటలను ఆర్పేందుకు పలువురికి సమాచారం ఇవ్వడ ంతో లారీ పాక్షికంగా ధ్వంసమైంది. దీంతో లారీలోని సిమెంట్‌ను మరో లారీలో తరలించి, మంటలు వ్యాపించిన లారీని మంటలను ఆర్పివేశారు. ఈ విషయమై పోలీసులను సమాచారం కోరగా తమకు ఎలాంటి ఫిర్యాధు అందలేదన్నారు.

# మృతురాలికి సంతాపం

*నూతనకల్ 20 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు బద్దం వీరమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మృతురాలి మృతదేహంపై కాంగ్రెస్ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, చంద్రకళ, అంజయ్య, గణేష్, మహేష్‌రెడ్డి, నర్సింహరెడ్డి, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు సన్మానం

**ఆలేరు, మే 20, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ పరిధిలోని అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని ఇటీవల పనులు తిరిగి మొదలుపెట్టడంతో 100 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి శనివారం రోజున ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, దాసి సంతోష్, చింతకింది మురళి, జెల్లీ నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, ఎండీ ఫయాజ్, ఎర్ర దేవదానం , వస్పరి శివ, ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లను వేగవంతం చేయాలి: ఎంపీపీ నెమ్మాది బిక్షం

**పెన్‌పహాడ్, మే 20, ప్రభాతవార్త:**



మండలంలోని కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని వేగవంతం పూర్తి చేయాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శనివారం మండల పరిధిలోని దర్శపురం గ్రామంలో ఏర్పాటు చేసిన చీదేళ్ల పీఏసీఎస్ కొనుగోలు ఉప కేంద్రాన్ని తహసీల్దార్ శేషగిరిరావుతో కలిసి సందర్శించి, ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే ఎగుమతి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణసందీప్, సర్పంచ్ నెమ్మది నగేష్, ఎంఆర్ఐ మట్టయ్య, అనంతారం సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు లింగస్వామి, గంగారపు శ్రీను, ఏఈఓ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆలేరు, మే 20, ప్రభాతవార్త:**



సబండ వర్గాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కులవృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు పట్టణ రజక, నాయి బ్రాహ్మణ, కమ్మరి, వడ్రంగి, మేదరి తదితర కులవృత్తిదారులు శనివారం రోజున స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం మా జీవితాల్లో వెలుగు నింపేలా ఉందని కొనియాడారు. గతంలో కూడా రజక వృత్తిదారులకు 250 యూనిట్ల ఉచిత కరెంటును మంజూరు చేసి చేతి వృత్తిదారుల ఆపద్బాంధవుడుగా సీఎం కేసీఆర్ నిలిచారని తెలిపారు. ఎల్లప్పుడు కేసీఆర్‌కి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ కుమార్, తునికి గణేష్, ఆలేటి బాస్కర్, బాలకిషన్ అశోక్, సంతోష్, ఉపేందర్ కృష్ణ, నాయి బ్రాహ్మణ, సంఘం అధ్యక్షులు కాసులబాద శివ, పాండు, ఉపేందర్, రంగబాబు, రాము, సుభాష్, మేదరి సంఘం అధ్యక్షులు కనికరం బిక్షపతి, హరిబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలి: మట్టిపెల్లి సైదులు

**మోతె, మే 20, ప్రభాతవార్త:**



అకాల వర్షాలు, ఈదురు గాలులు, రాళ్లవాన వల్ల ఇండ్లు కూలిపోయిన పేదలకు ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని రాంపురం తండా, బుర్కచర్ల విబాలాపురం, రావిపహాడ్, మామిళ్లగూడెం, హుస్సేనాబాద్, గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, రాళ్లవాన రావడం మూలంగా ఇండ్లు కూలిపోయిన వారికి పక్క ఇల్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం, ఈదురు గాలులు, వడగళ్ల వాన కురవడం మూలంగా బారీ ఈదురు గాలులు రావడం వల్ల పెద్ద పెద్ద వృక్షాలు కూలి ఇళ్ల మీద పడడంతో రాంపురం గ్రామంలో అనేక ఇల్లు నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కూలిపోవడం వల్ల అనేకమంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాంపురం గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టి ఇల్లు కూలిపోయిన వారికి పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. స్వల్పంగా దెబ్బతిన్న ఇండ్లకు నష్టం అంచనా వేసి వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రమాదం జరిగి రెండు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ యాదగిరికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వెలుగు మధు చెగువేరా, శీలం సతీష్‌యాదవ్, ఆయా గ్రామాల బాధితులు కొర్ర మంగితి, ఆంగోత్ పొట్టి, కొర్ర చిలుకమ్మ, బూక్య దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆలేరు జర్నలిస్టుల నిరసన

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళులు, వినతి

**ఆలేరు, మే 20, ప్రభాతవార్త:**



అవినీతిని వెలికి తీసి ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న జనం టీవీ శంకర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ఆలేరు ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కుర్షిద్ పాషా మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా మారారని ఆరోపించారు. కలానికి సంకెళ్లు వేస్తే ఉద్యమిస్తామన్నారు. శంకర్‌ను బేషరతుగా విడుదల చేయాలన్నారు. ఆలేరులోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమకొండ ఉపేంద్రచారి, ప్రధాన కార్యదర్శి అరె బానుప్రసాద్, కోశాధికారి గుండు మహేందర్, ప్రజాపక్షం సామల సిద్దులు, అరె సాయికుమార్, కొరుటూరి ఉపేందర్, సిరిగిరి స్వామి, మల్లేకల రవికుమార్, సీసా సాయిరాం, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు చింతకింది వెంకటేశం, పోతుగంటి సంపత్, చింతకింది కృష్ణ, శ్రవణ్, ఎర్రోజు రాజు, బోడ శ్రీకాంత్, మంచన మల్లేశం, పాకల హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వు పూడిక తీత పనుల ఆకస్మిక తనిఖీ

**ఆత్మకూర్‌ఎస్, మే 20, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నసింపేట గ్రామంలో గ్రామ పంచాయితీ ఉపాది హామీ గొరవ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిర సుందరి కిరణ్‌కుమార్ శనివారం నసింపేట చెర్వు పూడిక తీత పనులన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండలు బాగా ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరక పనిచేయవలసిందిగా కోరడమైనది అదేవిధంగా కొలతల ప్రకారం పని చేయించు కూలీలకు 272 రూపాయలు వచ్చే విధంగా చూయించి పనులు చేయించవలసిందిగా ఆదేశించి పీల్ట్ అసిస్టెంట్ బోడ్డు లింగయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, ఉపాది హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పట్ల ఎంపీపీ సంతాపం

**పెన్‌పహాడ్, మే 20, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోగుల జానయ్య తండ్రి పోగుల లింగయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఎంపీపీ నెమ్మాది బిక్షం మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ లింగయ్య కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు కొండ జానకిరాములు, అనంతుల శ్రీనివాస్, నారాయణ కృష్ణారెడ్డి, ఒగ్గు దేవయ్య, గోవర్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్దిదారులకు కుట్టు మిషన్లు అందజేత

**ఆలేరు, మే 20, ప్రభాతవార్త:**



2018/19 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆలేరు మండలంలోని ఇద్దరు లబ్దిదారులకు రూ.50,000 లా విలువ చేసే రెండు ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అందజేశారు. శనివారం ఆలేరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన పంగ సరిత చెవుల స్వరూప లకు ఎంబ్రాయిడరీ కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా గుండాల, రాజపేట, మండలాలకు చెందిన లబ్దిదారులకు రుణాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌రావు, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, ఆయా మండలాలకు సంబంధించిన సర్పంచులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: తహసీల్దార్ పుష్ప

**ఆత్మకూర్‌ఎస్, మే 20, ప్రభాతవార్త:**

గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్య పనులు చేపట్టాలని తహసీల్దార్ పుష్ప తెలిపారు. పరిశుద్ద పనుల పరిశీలన కార్యక్రమంలో బాగంగా శనివారం మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామాల్లో వీదులను పరిశీలించారు. శుభ్రం చేయడం వీదిలో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని వచ్చే వర్షాకాలంలో అందర్ రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం చూపు లేని వారికి వరం

తుంగతుర్తి 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం చూపు లేని వారికి వరం లాంటిదని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. శనివారం మండల పరిధిలోని బాపని బావి తండాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ శాఖలపై కళా బృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాములు, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుడు యుగేందర్‌పై దాడి

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



అఖిలపక్ష నాయకుడు వర్రెపాటి యుగేందర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు మున్సిపాల్టీ కేంద్రంలోని అనంతారం సమీపంలో శనివారం దాడి చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని తిరుమలగిరిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తన సొంత ఊరైన అడ్డగూడూరు మండలం పాదర్శపురనం వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అనంతారం సమీపంలో తన కారును అడ్డగించి అద్దాలు పగులగొట్టి దాడి చేసినట్లు తెలిసింది. పోలీసులు వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యేకు డప్పు, చిర్రతో మాదిగలు బుద్ధి చెబుతారు

శాలిగౌరారం 20 ప్రభాతవార్త



రానున్న ఎలక్షన్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు మాదిగలు డప్పు, చిర్రతో బుద్ధి చెప్పుతారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎమ్మార్పీఎస్ కొడుకులకు దళిత బంధు ఇచ్చామన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఇంట్లో నుండి దళితులకు దళిత బంధు ఇవ్వడం లేదని ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు ప్రవేశ పెట్టిందన్నారు. మాదిగ జాతి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన గాదరి కిషోర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఇకనైనా మాదిగలకు క్షమాపణ చెప్పేదాక పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు.

## పోలీస్ కళా బృందం వారిచే అవగాహన కార్యక్రమం

శాలిగౌరారం 20 ప్రభాతవార్త



మండలంలోని తక్కెలపహాడ్ గ్రామంలో శుక్రవారం రాత్రి నల్గొండ జిల్లా పోలీస్ కళా బృందం వారిచే మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, గుట్కా, మద్యపాన నివారణపై పాటలు పాడి నాటికలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో యువత మంచి మార్గాల్లో నడవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వాటికి బానిస కావద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిషోర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి : అఖిలపక్ష నాయకులు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ మాదిగ సామాజిక వర్గానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిలపక్ష సామాజిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్లో వై. నరేష్ అధ్యక్షతన అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులపైన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు ఖండించారు. ఎమ్మెల్యే తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అఖిలపక్ష నాయకులకు దళితులు, మాదిగ సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 24 గంటలలో క్షమాపణ చెప్పకుంటే 24వ తేదిన వందలాది మందితో తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపి దిగ్బంధ చేస్తామని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దళిత వాడలకు రానివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ, వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడెం లింగయ్య, యుగేందర్, భాస్కర్, బుక్కరాజు తిరుపతి, దీనదయాళ్, కందుకూరి శ్రీను, ఎర్ర యాదగిరి, రాంబాబు, జమ్మిలాల్, సైదులు, అబ్బాస్, వీరేష్, రవి, మల్లేపాక కృష్ణ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాటలు వక్రీకరించడం సరికాదు


తిరుమలగిరి 20 ప్రభాతవార్త



ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ఓర్వలేక అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే మాటలను వక్రీకరించి మాట్లాడడం సరికాదని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయకున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులను అడ్డం పెట్టుకొని సోషల్ మీడియాలో అవాక్కులు చవాక్కులు మాట్లాడుతున్నారని వారు అన్నారు. దళిత బంధు ద్వారా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలలో వెలుతురు నింపారని ఓర్వలేకనే ఎమ్మెల్యేపై అబాండం వేస్తున్నారని చెప్పారు. గతంలో కూడా ఇక్కడ స్థానికులు ఎమ్మెల్యేలు ఎవరు లేరని వారందరి కంటే ఎక్కువ అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అని వారు తెలిపారు. ఎమ్మెల్యేపై తప్పుగా మాట్లాడితే దళితులం సహించేది లేదని వారు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పత్తేపురం సరిత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం, బాబు, ఎల్లయ్య, ఎర్ర శ్రీనివాస్, సోమేశ్వర్, రమేష్, జగన్, త్రిశూల్, గణేష్, నాగరాజు, రంజిత్, యాకయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం హేయమైన చర్య

తుంగతుర్తి 20 ప్రభాతవార్త



దళితుడు అన్న సంగతి మరిచి దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా స్థానిక శాసన సభ్యులు మాట్లాడడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళితులను చిన్న చూపుగా చేసి మాట్లాడడం తగదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పనితీరును ప్రశ్నిస్తే దాడులు చేయడం ఆయన చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా అభివృద్ధి గురించి మాట్లాడిన అడ్వకేట్ యుగందర్‌పై దాడి చేయడం సరైనది కాదు అని అన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా పంపిణీ చేయని ఎమ్మెల్యే అభివృద్ధి గురించి మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు త్వరలో ప్రజాస్వామిక పద్ధతిలోనే తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే ఈ నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, ప్రవీణ్‌రెడ్డి, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నాగారం 20 ప్రభాతవార్త

వేసవికాలంలో జరిగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్ఐ ముత్తయ్య అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వేసవికాలంలో దొంగలు ఇండ్ల ముందు ఆరు బయట విలువైన ఆభరణాలతో నిద్రించవద్దని అన్నారు. విలువైన వెండి, బంగారు ఆభరణాలను అధిక మొత్తంలో డబ్బులను ఇండ్లలో ఉంచుకోవద్దని సూచించారు. అదేవిధంగా రాత్రి వేళలో అనుమానాస్పదమైన వ్యక్తులు తారసపడినట్లయితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 100కి డయల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పిడమర్తి

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



సూర్యాపేటకు వెళ్తూ మార్గ మధ్యలో తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి జెఏసి రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, మధు, అంజి, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలో కొనసాగుతున్న పారిశుద్ధ్య వారోత్సవాలు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా శనివారం5వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, కమిషనర్ దండు శ్రీను 5వ వార్డును పరిశీలించారు. మురికి కాలువలు శుభ్రం చేయించి కంప చెట్లను తొలగించారు. వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు పిచికారి చేయించారు. శానిటేషన్ సిబ్బందితో పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, పరుశరాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

*నల్లగొండ టౌన్, మే 20 ప్రభాతవార్త*

యాదవ, కుర్మలను, యాదవ కులవృత్తిని కించపరుస్తూ యాదవ సామాజిక వర్గానికి చెందిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని యావత్ యాదవ సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో యాదవ, కుర్మల జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కళాశాల నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం క్లాక్ టవర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను సదర్ దున్నరాజులతో తొక్కించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నోముల భగత్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కులవృత్తులను ఏనాడు పట్టించుకోలేదని, కులవృత్తులకు ఊతమిచ్చిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. యాదవ, కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం



ద్వారా మాంసం ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మత్స్యకార, ముదిరాజ్ కులాలకు చేపల పంపిణీ పథకం ద్వారా మత్స్య సంపదలో సైతం రాష్ట్రం అగ్రగామిగా ఉందన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కులవృత్తులపై ఆధారపడిన వివిధ బలహీన వర్గాలను ఆదుకునేందుకు కూడా నిర్ణయం తీసుకున్నారన్నారు. గొర్రెలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న బలహీనవర్గాల ఆశాజ్యోతి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా యాదవులను, యాదవుల కులవృత్తిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడాన్ని యావత్ యాదవ, కుర్మ జాతి ఖండిస్తుందన్నారు. యాదవులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఈ నెల 24వ తేదీలోపు రేవంత్‌రెడ్డి యాదవులకు క్షమాపణలు చెప్పకుంటే 25న పెద్ద ఎత్తున గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ, కుర్మల జెఏసి రాష్ట్ర నాయకులు రాజారాం యాదవ్, కడారి అంజయ్య యాదవ్, లొడంగి గోవర్ధన్, సోమనబోయిన సుధాకర్, నూక కిరణ్ యాదవ్, సాదం సంపత్‌కుమార్, చీర పంకజ్ యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, ముచ్చర్ల ఏడుకొండలు, అశోక్ యాదవ్, నక్క శ్రీశైలం యాదవ్, జువ్వాజి వెంకటేశం యాదవ్, ఈరటి బాలరాజు యాదవ్, మామిడి పద్మ యాదవ్, గుండెబోయిన జానయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గాదరి కిషోర్ మాదిగలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

*మునుగోడు, మే 20 ప్రభాతవార్త*

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ దళితబంధు విషయపై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులను అవమానపర్చినందుకు గాను తక్షణమే మాదిగలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తిలో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అవమాన పరుస్తున్నాడన్నారు. అహంకారం, బలుపు, అధికార మదం తగ్గించుకుని మాట్లాడకపోతే తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గాదరి కిషోర్ అవినీతికి, అక్రమాలకు, ఇసుక దందాకు, చిల్లర రాజకీయాలకు రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాడన్నారు. ప్రజాప్రతినిధిగా హుందాగా మాట్లాడాల్సిందిపోయి వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నాడన్నారు. నోరు అదుపులో పెటుకోకపోతే ప్రజలు నాలుక చీరేస్తారని అని హెచ్చరించారు. తుంగతుర్తిలో అత్యధిక ఓటు్లు కలిగిన మాదిగలను అవమానించిన కిషోర్‌కు వచ్చే ఎన్నికల్లో మాదిగలే రాజకీయ ఘోరీ కడతారని హెచ్చరించారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దళిత బంధు ద్వారా దళితులకు ఇస్తున్న డబ్బులు కెసిఆర్ ఫామ్ హౌస్ నుండే గాదరి కిషోర్ ఇసుక దందాలో తీసుకున్న కమీషన్ నుండి ఇస్తున్నవి కావనే సత్యం తెలుసుకోవాలన్నారు. తరతరాలుగా దోపిడికి గురైన ప్రజలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటినే ప్రభుత్వం ఇస్తుందే తప్ప గాదరి కిషోర్ ఇంట్లో నుండి ఇస్తున్నవి కావన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి గాదరి కిషోర్‌ను బిఆర్ఎస్ పార్టీలో నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వద్దని హెచ్చరించారు. గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే గాదరి కిషక్షర్ నియోజకవర్గంలో తిరగలేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లెంకలపల్లి గ్రామ నూతన గీత పారిశ్రామిక సహకార సంఘం ఏకగ్రీవ ఎన్నిక

*మర్రిగూడ, మే 20 ప్రభాతవార్త*

మండలంలోని లెంకలపల్లి గ్రామంలో శనివారం నూతన గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను జిల్లా సహకార ఎన్నికల అధికారి ఎండి మహమూద్ ఆలీ, పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం నూతన అధ్యక్షులుగా



ఐతగోని పాపయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా బోడ అంజయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శి పదవికి ఐతగోని మల్లయ్యగౌడ్, ఐతగోని శ్రీనివాస్‌గౌడ్‌లు పోటీపడడంతో ఎన్నికల అధికారి బ్యాలెట్ పద్దతిలో ఓటింగ్ నిర్వహించడంతో ఒక్క ఓటు తేడాతో ఐతగోని మల్లయ్యగౌడ్ గెలుపొందారు. కార్యవర్గ సభ్యులుగా లక్ష్మయ్యగౌడ్, సత్తయ్యగౌడ్, నర్సింహగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన పాపయ్య గతంలో సుమారు రూ. 3 లక్షలు ప్రభుత్వానికి చెల్లించి సొసైటీకి ఆరు ఎకరాల భూమిని కొనుగోలు చేసి అందులో నాలుగు వేల ఈత, ఖర్జూర మొక్కలను నాటించి వాటి పెరుగుదలకు కృషి చేస్తూ ఔన్నత్యాన్ని చాటుకున్నాడు. కులవృత్తి అభివృద్ధికి దోహదపడుతున్న పాపయ్యగౌడ్‌ను గ్రామ గీత కార్మికులు ఏకధాటిగా గత 55 స ంవత్సరాలుగా ఏకగ్రీవంగా పట్టం కడుతూ వస్తున్నారు. గతంలో ఆయనకు గ్రామ ప్రజలు సర్పంచ్‌గా కూడా అధికారం కట్టబెట్టారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్, సత్తయ్యగౌడ్, తిరుపతయ్యగౌడ్, గీత కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షుడు సహా కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి

### అకాల వర్షాలకు పలు గ్రామాల్లో ఆగమాఘం

*మర్రిగూడ, మే 20 ప్రభాతవార్త*





మండలంలోని భట్లపల్లి గ్రామం బడేటి రామస్వామికి చెందిన ఆవు మేత మేస్తుండగా పిడుగుపాటుకు శనివారం అక్కడికక్కడే మృతి చెందింది. రైతు ఫిర్యాధు మేరకు ఆర్‌ఐ పాండురంగారెడ్డి, అసిస్టెంట్ వైద్యాధికారి ఎల్లేశ పంచనామా నిర్వహించారు. మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న వరి ధాన్యం రాశులన్నీ అకాల వర్షానికి తడిచి ముద్దయ్యాయి. రైతులు లబోదిబోమంటున్నారు. రామిరెడ్డిపల్లి గ్రామంలో తేలికపాటి రాళ్లవాన కురిసింది. లెంకలపల్లి, నామాపురం, మేటిచందాపురం గ్రామాలలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. మర్రిగూడ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న సీసీ రోడ్డుపై గాలి వానకు చెట్టు విరిగి పడిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం సంభవించింది. ఇలా మండలంలో ఈదురు గాలులు, అకాల వర్షాలతో ఆగమాఘమైందని మండల రైతులు లబోదిబోమంటున్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మండలి చిన్న లింగయ్యయాదవ్‌ను పరామర్శించిన జైవీర్‌రెడ్డి

*నిడమనూరు, మే 20 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మండలి చిన్నలింగయ్యయాదవ్ కుమారుడు విజయ్‌కృష్ణ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి శనివారం మండలి చిన్న లింగయ్యయాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంగి జ్యోతి, పిసిసి సభ్యులు శివమారయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్, మజ్జిగపు దయాకర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తుల అశోక్, నాగిరెడ్డి, నరేందర్, బాలయ్య, బక్కయ్య, నాగేందర్, రమణయ్య, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష కోట్ల ఎరువుల సబ్సిడీ పట్ల హర్షం

*నేరేడుచర్లటౌన్ మే 20 ప్రభాతవార్త*



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల కోసం రూ.లక్ష కోట్ల సబ్సిడిని ప్రకటించడం హర్షణీయమని నేరేడుచర్ల పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం సాయంత్రం నేరేడు చర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ప్రకటించిన విధంగా రైతులకు రూ.లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. వానాకాలం పంటకు కా వలసిన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచి రైతులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కా ర్యదర్శి కొణతం నారాయణరెడ్డి, బూత్ అధ్యక్షుడు కాల్వ సైదులు, బిజెపి నాయకులు దేవిరెడ్డి నాగిరెడ్డి, కడియం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుల్ బెడ్ రూమ్స్ ఇండ్లను ఉపయోగంలోకి తీసుకురావాలి : సిపిఎం

*బీబీనగర్, మే 20 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి బండారు శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా లోపం కన్పిస్తుందన్నారు. మౌళిక సదుపాయాలను కల్పించి పేదలకు ఉపయోగంలోకి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్లుయు గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఎల్లంల సత్యనారాయణ, సందెల రాజేష్ తదితరులున్నారు.

## సుందరయ్య పోరాట స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటం చేయాలి : ఎండి.జహాంగీర్

*బీబీనగర్, మే 20 ప్రభాతవార్త*

అమరజీవి సుందరయ్య పోరాట స్ఫూర్తితో దేశంలో పెరుగుతున్న మతోన్మాదంపై పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. రాఘవాపురంలో సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శంగా ఉందని, బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు గాడి శ్రీనివాస్, సందెల రాజేస్, టంటం వెంకటేశం, ఎల్లంల సత్యనారాయణ, ఉమర్, ఎరుకలి భిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి, బలమోని జంగయ్య, ఎర్రోళ్ల రంజిత్, మేకల బాలయ్య, సిల్వేరు మహేష్, చిన్న మల్లేశం, పెద్ద మల్లేశం, ఉపేందర్ తదితరులున్నారు.

## నర్సమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, మే 20 ప్రభాతవార్త



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి శోభారాజు, కర్నాటి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, ఏనుగు సుధాకర్‌రెడ్డి, కర్నాటి అంజిరెడ్డి, కంచుకొమ్ముల శ్రీనివాస్, సుర్కంటి శంకర్‌రెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, ఆరూరి పాండు, మేడి రాజు, ఆరూరి నర్సింహ, చిరగోని శ్రీశైలం, గోలి నరేష్, రూపని అజిత్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టిఆర్ జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, మే 20 ప్రభాతవార్త



సినీ నటుడు జూనియర్ ఎన్టిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో జూనియర్ ఎన్టిఆర్ అభిమాన సంఘం నాయకులు ఉయ్యాల నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను అభిమానులతో కలిసి ఆయన కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు బోయ సైదులు, ఉయ్యాల చిన్న నాగరాజు, కొత్త లింగస్వామి, పాలకూరి సాయిబాబా, ఆనగంటి నరేష్, బెలిజ మహేష్, గంగాపురం రాము, సోయల్, కొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ మృతికి నేతల నివాళులు

చిట్యాల రూరల్, మే 20 ప్రభాతవార్త



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పంతంగి శంకర్, వెంకటేశం మాతృమూర్తి పంతంగి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ కల్లు గీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌గౌడ్‌లు శనివారం వేర్వేరుగా గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. వారి వెంట చెరుకు మధుసూదన్, బొడిగె సైదులు, బొడిగె అంజయ్య, బొడిగె బాలరాజు, బొడిగె ప్రభాకర్, జిల్లా యాదయ్య, బొడిగె సాయికుమార్, చెరుకు వెంకటేష్, కొయగూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు సమితి మండల అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి నియామకం

చిట్యాల రూరల్, మే 20 ప్రభాతవార్త



చిట్యాల మండల రైతు బంధు సమితి అధ్యక్షుడిగా వెలిమినేడు గ్రామానికి చెందిన దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, ఉపసర్పంచ్‌లు మంకాల మచ్చేందర్, బాతరాజు రవీందర్, నాయకులు మెండే సైదులు, నాతి శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, చిరగోని రవీందర్, ఆరూరి ధనుంజయ, బొంతల రామకృష్ణారెడ్డి, జినుకల ప్రభాకర్, నీర్లకంటి నరసింహారెడ్డి, బైకాని నాగరాజు, కోరగోని రామచంద్రం, బైకాని నర్సింహ, గుర్రం జంగయ్య, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు దరఖాస్తు చేసుకోండి

చిట్యాల రూరల్, మే 20 ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో జూన్ 2న నిర్వహించనున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు నకిరేకల్ నియోజకవర్గంలోని యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలకంఠం రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్ర, తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య ఉద్యమం, జనరల్ నాలెడ్జ్ అంశాలపై నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షల్లో పాల్గొని బహుమతులు పొందవచ్చని సూచించారు. 16 నుండి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన యువతీ యువకులు జూన్ 1వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ క్విజ్ పోటీలో పాల్గొనాలనుకునే వారు ముందుగా 76618 99899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్ లింకు వస్తుంది. ఆ లింక్ ఓపెన్ చేసి అందులో వివరాలు నింపి సబ్మిట్ నొక్కాలని వివరించారు. జూన్ 2వ తేదీన ఆన్‌లైన్‌లో పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందులో 60 ప్రశ్నలకు 60 మార్కులు గంట సమయం ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గం వారీగా బహుమతులు అందజేస్తారని ప్రకటించినట్లు తెలిపారు. క్విజ్ కాంపిటీషన్‌కు సంబంధించి ఏవైనా సందేహాలుంటే చరవాణిలో 81428 03456, 81429 03456 నెంబర్లను సంప్రదించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

హుజూర్‌నగర్ మే 20 ప్రభాతవార్త



రానున్న వర్షాకాలం దృష్ట్యా హుజూర్‌నగర్ పురపాలక సంఘం పరిధిలోగల 28 వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు మే 27 వరకు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ కాలువల పూడికతీత, రోడ్ల వెంట పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించుట, మెయిన్ రోడ్లు శుభ్రపరుచుట, శిథిలావస్థకు చేరిన ఇండ్లను తొలగించుట, ఇళ్లలో నిల్వ ఉంచుకున్న పాడిచెత్తను సంగ్రహించుట వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. శనివారం 5వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి డ్రైనేజీలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ వార్డు కౌన్సిలర్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## కొండమీది గోపయ్య చిరస్మరణీయుడు

పెన్‌పహాడ్, మే 20, ప్రభాతవార్త:



సీపీఎం సీనియర్ నాయకులు కొండమీద గోపయ్య చిరస్మరణీయుడని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, అన్నారు. శనివారం మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు కొండమీద గోపయ్య ఇటీవల మృతి చెందగా సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అధ్యక్షత నిర్వహించిన సంస్మరణ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. పేద ప్రజల కోసం గ్రామంలో అనేక పోరాటాలు చేసిన నాయకుడు గోపయ్య అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుల మేధర మెట్ల వెంకటేశ్వరరావు, ములకలపల్లి రాములు, రణపంగ కృష్ణ, కోట గోపి, చినపంగి నర్సయ్య, మాజీ ఎంపీటీసీ పిచ్చమ్మ, బీఆర్ఎస్ నాయకుల కట్టెల విజయ్‌కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, సైదులు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుల బచ్చలకూరి రాంబాబు, సోమన్న, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్సం

### కూలిన హైవే హోర్డింగ్

### భారీగా ట్రాఫిక్‌జామ్

### సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు

నాగారం 20 ప్రభాతవార్త



శనివారం నాగారం మండల కేంద్రంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. గాలి వాన దాటికి మండల కేంద్రంలోని సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిపై ఉన్న హైవే హోర్డింగ్ రోడ్డుకి అడ్డంగా పడిపోవడంతో దాదాపు రెండు గంటలు ట్రాఫిక్‌జామైంది. సమాచారం తెలుసుకున్న సిఐ రాజేష్, ఎస్ఐ ముత్తయ్యలు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వర్షాన్ని సైతం లెక్క చేయకుండా శ్రమించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. గాలి వానకు మండల పరిధిలోని చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- కుందూరు రఘువీర్, జయవీర్**

తిరుమలగిరి సాగర్, మే 20, ప్రభాతవార్త:



క్రీడలు శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయులు రఘువీర్‌రెడ్డి, జయవీర్‌రెడ్డిలు అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో వీరి ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మహిళా కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో ఇరు రాష్ట్రాల నుంచి సుమారు 14 జిల్లాల జట్లు తలపడనున్నాయి. ఈ పోటీలు హోరాహోరీగా ప్రోకబడ్డీని తలపించే విధంగా భారీ విద్యుత్ లైటింగ్ వెలుగులతో ఏర్పాట్లు చేసి ప్రేక్షకులను అబురపరిచే విధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భారీగా సీనియర్ క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, జనసమూహంతో నిండి పోయిన పాఠశాల ప్రాంగణం నిండిపోయింది. ఈ కార్యక్రమంలో శాగం పెద్దిరెడ్డి, కల్వని చంద్రశేఖర్, షేక్ సుభాని, నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, పిట్టల కృష్ణ, తిరుమలు, బద్దెల వెంకన్న, షేక్ అక్రం, శాగం లింగారెడ్డి, గోపినాధ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విస్తృతదాడులు

**- 370 కేజీల బెల్లం స్వాధీనం**

**- 1950 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

హుజూర్‌నగర్ మే 20 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ పరిధిలో విస్తృత దాడులు నిర్వహించారు. కోదాడడిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్, పోలీస్‌శాఖ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పోలీస్ ఎస్ఐలు తమ మండలాల్లో బెల్లం, పటిక సరఫరాదారులు, సారాతయారీ, రవాణ చేసిన వారిని గుర్తించి వారిని తహసీల్దార్ల ముందు బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో భాగంగా నియోజకవర్గపరిధిలోని మఠంపల్లి మండలపరిధిలోని రామచంద్రాపురం తండాకు చెందిన ఆంగోతు రంగా తండ్రి రాములుఇంటి వద్ద నుండి 300 కేజీల బెల్లం, ఆంగోతు శివ తండ్రి ఇంటి వద్ద నుండి 70 నల్లబెల్లం బస్తాలు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఆంగోతు రంగా, మంచ్యాతండాకు చెందిన రూపావత్ రంగాలపై కేసు నమోదు చేశామన్నారు. అనంతరం సూర్యాపేట డిటిఎఫ్‌వారు మేళ్లచెరువు మండలపరిధిలోని వెల్లటూరు కాలనీలో దాడులు నిర్వహించి 1950 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐలు సతీష్‌రెడ్డి, దివ్య, ధన, సంజయ్, రవి, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్**

నేరేడుచర్లరూరల్ మే 20 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమబోర్డునుండి గుర్తింపు కార్డులు అందజేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్య క్షుడు కామళ్ల నవీన్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామంలో ప్రగతి శీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో మాట్లా డుతూ కార్మికులు గత 15, 16 సంవత్సరాల ను ండి పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నప్పటికీ ఇంకా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. భవన నిర్మాణ కారి ్మకులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమవుతున్నాయన్నారు. నిత్యావ సర ధరలు, పని గంటలు పెరిగి కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారనా ్నరు. కార్మికులకు డబల్‌బెడ్ రూం ఇం డ్లు మంజూరు చేసి పని లేని కార్మికులకు పని కల్పించి పని గంటలు తగ్గించాలని కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బొమ్మకంటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా




పి.మట్టయ్య, ఉపాధ్యక్షునిగా బొమ్మకంటి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా మండలి నాగయ్య, కోశాధికారిగా కోల సైదులు, సభ్యులుగా కోల సుధాకర్, మండలి శ్రీను, మండలి మల్లేష్, మల్లేబోయిన జనార్దన్, బొమ్మకంటి సైదులు, బొమ్మకంటి జానులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో శ్రీను, వినోద్, చింతమళ్ల అంజయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య వ్యక్తికాదు శక్తి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి**

నేరేడుచర్లటౌన్ మే 20 ప్రభాతవార్త



పుచ్చలపల్లి సుందరయ్య ఒక వ్యక్తి కాదు శక్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అ న్నారు. శుక్రవారం రాత్రి నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో జరిగిన సుందరయ్య 38వ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ బాల్యం ను ండే నిరుపేదలు పడుతున్న కష్టాలను చూసారని, కులవివక్షత, శ్రమదోపిడి వంటివి చూసి చలించిపోయారన్నారన్నారు. కూలీల కష్టాలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసి పెత్తందార్ల మీద పోరాటం చేశారన్నారు. ప్రపంచ మానవాళి దిశానిర్దేశం కేవలం ఎర్ర జెండాతో సాధ్యమని నమ్మిన వ్యక్తి సుందరయ్య అని కొ నియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంతప్రకాశ్, శ్రీధర్, మర్రి నాగేశ్వరరావు, జీడిమెట్ల రవి, రాణమ్మ, పాలకూరి రాములమ్మ, కట్ల మధు, మామిడి నాగసైదులు, చలసాని అప్పారావు, బాబూరావు, సుంకరి వెంకటేశ్వరరావు, కరాంటి మురళి, అరిబండిప్రసాదరావ, పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అదనపు కోర్టు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ మే 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌కు ఇటీవల మంజూరు కాబడిన అదనపు జిల్లాకోర్టును త్వరలోనే ప్రారంభించ డానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ తెలిపారు. శనివారం హుజూర్‌నగర్ కోర్టును పరిశీలించి అనంతరం న్యాయవాదులు ఏర్పాటు చేసిన సన్మానసభలో ఆయన మాట్లాడారు. ఇక్కడ భవన సముదాయం అన్ని వసతులు కలిగిఉండి అదనపు జిల్లా కోర్టుతోపాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును కూడా ఏర్పాటు చేయడానికి అత్యంత సౌకర్యవంతంగా ఉందన్నారు. ఫర్నీచర్ తదితర మౌలిక వసతులన్నీ భేషుగ్గా ఉన్నాయని ఏమైనా ఫర్నీచర్ తక్కువైతే హైకోర్టుతో మాట్లాడి నూతన ఫర్నీచర్ తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.జిల్లావ్యాప్తంగా వివిధ కోర్టులలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంచేత న్యాయస్థానాలలో కార్యకలాపాలు నిర్వహించ డానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవలసి



వస్తుందన్నారు. వాటిని అధిగమించడానికి నూతన సిబ్బంది నియామకం కొరకు తగు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూన్ మొదటి వారంలో అదనపు జిల్లా కోర్టు ప్రారంభమవు తున్నట్లుగా తాము భావిస్తున్నామని, ప్రారంభోత్స వానికి స్థానిక న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుళ్లు ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని గజమాల, బోకేలు, పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, ఇంఛార్జ్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, న్యాయ వాదులు నారపురాజు శ్రీనివాస రావు, కాల్వ శ్రీనివాస రావు, అంబటి శ్రీనివాసరెడ్డి, నట్టె సత్యనారాయణ, కృష్ణయ్య, రవికుమార్, బాలకృష్ణ, కుక్కడపు నర్సింహారావు, పిడమర్తి చంద్రయ్య, కొట్టు సురేష్, ధూళిపాల శ్రీనివాసరావు, ఆర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ జయశ్రీ,ఇంఛార్జ్ సిఐ రామకృష్ణారెడ్డి, హుజూర్ నగర్ ఎస్ఐ వెంకటరెడ్డి, కోర్టు సూపరిండెంట్లు పానుగోతు సైదానాయక్, సోహైల్, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలను ప్రతినిత్యం శుభ్రపరచాలి

**- ఎండివో శంకరయ్య**

నేరేడుచర్లరూరల్ మే 20 ప్రభాతవార్త



గ్రామాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని ఎండివో శంకరయ్య అన్నారు. ఆయన నేరేడుచర్ల మండలం ముకుందాపురం, కల్లూరు గ్రామాలలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం వీధులను, మురికి కాలువలను శుభ్రం చేసి మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసు కోవాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వకార్యాలయాలు, బస్టాప్‌లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామాలు పరిశు భ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత పారిశుద్ధ్య కార్మికులదే అన్నారు. ఈ కార్య క్రమంలో కల్లూరు, ముకుందాపురం గ్రామ సర్పంచ్‌లు పల్లెపంగ నాగరాజు, మల్లా రెడ్డి, కార్యదర్శులు పద్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రం సేవలను వినియోగించుకోవాలి

**- ఎంపిపి బాలాజీనాయక్**

అడవిదేవులపల్లి మే 20 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందించే సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల ఎంపిపి బాలాజీ నాయక్ కోరారు. శనివారం మండలకే ంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్యసమితిసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అడవిదేవులపల్లి మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉన్న ఆరోగ్యసేవల గురించి ఎంపిపి బాలాజీనాయక్ వివరణ కోరగా మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ సమావేశంలో వివరించారు. ఈ



సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కలిగించాలని కోరారు. ముందు జాగ్రత్త చర్యలో భా గంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో తగినన్ని బెడ్స్, ఐవి ఫ్లూయిడ్స్, ఎఎన్ఎంలు, ఆశాస్, అంగన్‌వాడీ కేంద్రాలలో తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమం లో జడ్‌పిటిసి కుర్ర సేవ్య, ఎంపిడివో షరీఫ్, గ్రామసర్పంచ్ కొత్త మర్రెడ్డి, జిలకరకుంటతండా సర్పంచ్ కుర్ర వ కీరా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఎంపిటిసి బాలు, సిహెచ్‌వో షాహిద్, ఎస్ఎంపి స్టాఫ్‌నర్స్ విజయలక్ష్మి, హెచ్ఈ వి.ఎస్.రెడ్డి, ఏఎన్ఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సమిష్టి దివ్యబలిపూజ ఉత్సవం

మేళ్ళచెరువు మే 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీమరియామాత దేవాలయ వార్షిక మహోత్సవ కార్య క్రమాలలో భాగంగా శనివారం సమిష్టి దివ్యబలిపూజ ఉత్సవం, దివ్యబలిపూజ గీతాలు, కొవ్వొత్తుల సమర్పణ, పురవీధులలో తేరుప్రదర్శన, ముగ్గుల పోటీలు, డ్యాన్స్ బేబి డ్యాన్స్‌తోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఫాదర్లు తుమ్మ ఇన్నారెడ్డి, చిన్నపరెడ్డి, బాలిరెడ్డి, సాగర్, తరుణ్, కరుణాకర్, జానేష్, నరేష్, వీరారెడ్డితోపాటు ఆలయ కమిటీల సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పట్టణాలు, గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. మే 20:*

పట్టణాలు, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ 3వ వార్డు నుంచి అంజనేయతండా వరకు 2.14 రూపాయలతో నిర్మించే సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి యావత్తు దేశం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, నల్లగొండ సుధాకర్, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్లు అన్నెపాక శ్రీను, నల్లబోతు వెంకటయ్య, సురభి రాంబాబు, దోరేపల్లి వెంకన్న, చాపల సైదులు, రావుల లింగయ్య, షేక్



అన్వర్, సుధారాణినాగరాజు, రామలింగయ్య, రావులపాటి ఎల్లయ్య, రెడ్డిపల్లి జానకిరాములు, రావిళ్ల చెన్నయ, బందిలి సైదులు, గడ్డం రమణ, షకీల్, కొండేటి అశోక్, షేక్ హుస్సేన్, బండి బానుప్రకాష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గుర్రై 34 మేకలు మృతి

### -తృటిలో ప్రాణాలతో బయటపడ్డ జీవాల కాపరి

### -రూ.4లక్షల ఆస్తినష్టం

*గుండాల, ప్రభాతవార్త :*

పాడుగుపాటుకు గుర్రై 34 మేకలు మృతిచెందిన సంఘటన శనివారం సాయంత్రం మండలంలోని తుర్కలాషాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే తుర్కలాశాపురం గ్రామానికి చెందిన ఉప్పుల సత్తయ్య, ఉప్పుల లింగమళ్ళ అనే జీవాలకాపురులు రోజు వారి కార్యక్రమంలో భాగంగా మేతకోసం మేకలను అడవికి కుమారుడైన ఉప్పుల రమేష్‌తో పంపించారు. శనివారం సాయంత్రం పడిన పిడుగుపాటుకు పశువుల పాకలో తోలిన 34 మేకలు పూర్తిగా అక్కడిక్కడే చనిపోగా జీవాల కాపరి తూటిలో ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు. రెక్కాడితే కానీ డొక్కాడని జీవాల కాపరి కుటుంబాలు కుటుంబపోషణకు పెంచుకున్న మేకలు కళ్ళెదుటనే పిడుగుపాటు పడి చనిపోవడంతో బోరున విలపిస్తున్నారు. సుమారుగా రూ.4లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు అయ్యింది. సంఘటన సమాచారం అందుకున్న స్థానిక ఎంపీపీ తాంద్ర అమరావతి శోభన్ జరిగిన విషయాన్ని నేరుగా స్థానిక ఎమ్మెల్యే చేరవేశారు. బాధతుల కుటుంబాలకు ఆర్థిక



సహాయం అందేలా ప్రత్నామ్యాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌ను, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారులను కోరారు. స్థానిక పశువైద్యశాఖ వైద్యాధికారి డా.ప్రత్యూష, ఆరై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకుని చనిపోయిన మేకలకు పోస్టుమార్టం చేసి పంచనామా చేశారు. బాధిత కుటుంబాలు ఆర్దిక సహాయం అందించి ఆదుకోవాలని మాజీ జడ్పీవైస్‌చైర్మన్ గండమీదిపాండరి, మాజీ ఎంపీపీ సంఘీవేణుగోపాల్, ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దారా సైదులు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, స్థానిక కొర్నా నరేష్, సర్పంచ్‌లు జక్కుల భిక్షమయ్య, పాల అబ్బులు, మార్కెట్ డైరెక్టర్ వంగూరు మల్లయ్యలు, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### -రైతులపై జరుగుతన్న దోపిడిని అరికట్టండి

### -పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్

*భువనగిరి ప్రభాతవార్త:*

మండలంలో, పట్టణంలో వివిధ రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం బృందం సందర్శించి, పర్యటన చేపట్టి ఆరుకాలం శ్రమించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోకి తీసుకొనివస్తే సంబంధిత అధికారులు గానీ సంబంధిత వ్యవసాయ మార్కెట్ ప్రతినిధులు గాని బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితులు ఎక్కడ పోయ్యాయని, కళ్ళలో ధాన్యాన్ని చూసి రైతు కళ్ళల్లో కన్నీళ్లు కారుతున్నాయి. ఒక దిక్కు తీవ్రమైన ఎండలు మరొక దిక్కు అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి మొలకెత్తుతుంటే ధాన్యాన్ని చూసి రైతులు ఆత్మహత్యనే శరణమని భావిస్తున్న రైతులకు కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం బృందం రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యేకంగా చూసి సందర్శించి వాళ్లకు మనోధైర్యం కల్పించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వస్తే రైతే రాజు



అవుతాడు అన్న రైతుల యొక్క ఆశలు ఆరుకాలం శ్రమించిన పంటను పూర్తిగా చేతికి వచ్చిన పంట దళారులు, మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని, రైతులు ఎవరు కూడా అధైర్య పడద్దని ఆత్మహత్యలకు పాల్పడవద్దని రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తుందని రైతులందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యకులు జిట్ట మల్లారెడ్డి, రైతు విభాగం పట్టణ అధ్యకుడు నాయిని వెంకటేశం, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ దాసరి మధు, అందే నరేష్, రైతులు జిట్ట బాల్‌రెడ్డి, గంజి బాల్‌రెడ్డి, కడారి హనుమంతు, బండి చిన్న మల్లేశం, దొడ్డి బాలయ్య, మల్లయ్య, పోచయ్య, ఎట్టయ్య, వెంకటేశం తరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరా దేశానికే ఆదర్శం

*నార్కట్‌పల్లి, మే 20 ప్రభాతవార్త*

మారుమూల పల్లె ప్రాంతాల నుండి పట్టణాల వరకు ఎక్కడా కూడా విద్యుత్ సంబంధింత సమస్యలు తలెత్తకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు , జిల్లా మంత్రి వర్యులు జగదశ్వర్ రెడ్డి సహకారంతో అన్ని వసతులు కల్పిస్తున్నామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్‌పల్లి గ్రామపంచాయితీ పరిధిలోని 6వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెబి ట్రాన్స్‌ఫారంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్టం మొత్తం నిరంతరం విద్యుత్ సరఫరా చేపడుతూ తెలంగాణ రాష్టం దేశానికే ఆదర్శమయ్యిందని ఆయన



అన్నారు. ప్రతివార్డు లోనూ ఎటువంటి అంతరాయంలేకుండా విద్యుత్ సరఫరా జరిగేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, వార్డు సభ్యులు , కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, నాయకులు చింతపల్లి బయ్యన్న, భాస్కర్ రెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయింపచేయడానికి కృషి చేస్తా

*నార్కట్‌పల్లి, మే 20 ప్రభాతవార్త*



ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మౌళిక వసతుల కల్పనకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించడానికి కృషి చేయగలనని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు జనారోగ్య సమితి చైర్‌పర్సన్ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన జరిగిని జనారోగ్య సమితి ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు , అందరికీ ఆరోగ్యం అందుబాటులోకి రావడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. వైద్య అధికారులు ఆస్పత్రి ప్రగతి ప్రణాళికను వివరించారు. మాతా శిశు ఆరోగ్యం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ అరుంధతి జన ఆరోగ్య సమితి కార్యాచరణ ప్రణాళికను వివరించారు. సమావేశం అనంతరం ఆయన యునాని ఆస్పత్రిని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డా॥సల్మాసుల్తానా, వైద్యాధికారి డా॥ రామకృష్ణ, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, గోపలాయిపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు , సబ్బంది శైలజ, సురేందర్ , బి.పద్మ, చంద్రకళ, లిల్లిగ్రేస్, గతాంజలి, శ్రీనయ్య, నాగమ్మ, గీత, స్వామిరాజ్, ఆశ కార్యకర్తలు , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సాయి సన్నిధి శోడశ వార్షికోత్సవ వేడుకలు

*చింతపల్లి,20మే,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల కేంద్రంలో మరో శిరిడిగా పిలవబడుతున్న చింతపల్లి శ్రీసాయి సన్నిధి వెలసి 16సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాయి సన్నిధిలో శనివారం వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుకలు 3రోజులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సాయిసన్నిధిలో జరిగే నిత్య సేవలతో పాటు ప్రత్యేక పూజలు, వివిద కార్యక్రమాలు నిర్వహించబడతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని కోరారు. 16వ వార్షికోత్సవం అద్వితీయంగా, అనుపమానంగా జరించుటకు ఆలయ కమిటి చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ కడకొండ్ల శ్రీ రామశరణ్ శర్మ ఆధ్వర్యంలో శైవాగమ ప్రతిష్టాచార్య బ్రహశ్రీ శానగొండ శివకిరణ్ శర్మ భ్రహ్మోత్సవంలో త్రయాహ్నిక దీక్ష శాస్త్రీయంగా జరుపుతున్నామని తెలిపారు. శనివారం మంగళవాయిద్య సంఘోషణ, గణపతి ప్రార్థన, వేదస్వస్తి, గోపూజ, బూతబలి, యాదశాల ప్రవేశము, విఘ్నేశ్వర పూజ, శైవశుద్ధి , మహా పుణ్యహవాచనం, పంచగవ్య, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామని తెలిపారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు సిద్ధం: మండల వ్యవసాయాధికారిణి స్టెఫీగ్రాఫ్

మిర్యాలగూడ రూరల్, మే 20 (ప్రభాతవార్త)

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార కేంద్రంలో సబ్సిడీపై జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మిర్యాలగూడ వ్యవసాయాధికారిణి స్టెఫీగ్రాఫ్ శనివారం తెలిపారు. 30కిలోల జీలుగు బస్తాకు రైతు చెల్లించాల్సిన ధర రూ.842.70గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అవసరమైన రైతులు భూమి పాస్ పుస్తకం, ఆదార్‌కార్డు జిరాక్స్‌తో సహకార సంఘంలో సంప్రదించాలని కోరారు. ఆమె వెంట అజ్మీరా సైదులు, రమేష్, షఫీ, స్వప్నరెడ్డి, హిమబిందులున్నారు.

## పూడికతీత పనులు ప్రారంభించిన చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ క్రైం, మే 20 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని సుందర్‌నగర్‌లో నాల పూడికతీత పనులను శనివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నాలాలు పొంగిపొర్లకుండ ముందస్తు జాగ్రత్తగా పూడికలు తీస్తున్నామని తెలిపారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా, నాయకులు దుర్గారావు, కోల వెంకన్న, కందగట్ల అశోక్, సుధాకర్, యల్లయ్య, రాంబాబు, నాగేందర్‌లున్నారు.

## కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

### - సీడీపీవో పద్మావతి

తిరుమలగిరి సాగర్, మే 20, (ప్రభాతవార్త)



కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం గ్రామంలో స్వరక్షాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలబాలికలు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆమె సూచించారు. ఇందనం, పవన్, నీళ్ల పొదుపు చేసే విధానంపై అవగాహన కల్పించారు. కూరగాయలు కడిగిన నీళ్ల వృధా చేయకుండా మొక్కలకు పోయాలన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ప్రమీల, అశాలు నాగరాణి, యల్లమ్మ, అంగన్‌వాడీ టీచర్లు కళావతి, రమణ, పుష్ప, పాపమ్మ, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

తిరుమలగిరి సాగర్, మే 20, (ప్రభాతవార్త)



అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలంలోని రాజవరం, జంగాల కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలన్నారు. వారికి కరెంట్, తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాత్రి సమయంలో కంపచెట్ల నుంచి పాములు, తేళ్లు, విషసర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, గోపాల్, వెంకన్న, దుర్గమ్మ, సైదుల, సైదమ్మ, రాజు, రాములమ్మ తదితరులు ఉన్నారు.

# ధాన్యం తగులబెట్టి నిరసన తెలిపిన బిజెపి

దేవరకొండ,20మే,(ప్రభాతవార్త)



పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు శనివారం భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల వరిధాన్యాన్ని తగులబెట్టి నిరసన తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడతూ రైతుల ఇబ్బందులను సంబందిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాననయం కొనుగోలు చేయకపోవడంతో గత నెల రోజులుగా రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికే పరిమితం అయ్యాయి తప్ప కోనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం రైతుల పేరుతో వారిని నట్టేటముంచుతుందని దుయ్య బట్టారు. మిల్లర్లతో మాట్లాడుతాం చేస్తామని చెబుతున్నారే తప్ప ఏమాత్రం పట్టించుకోవడంలేదని ,తాలు తరుగు ,రవాణా చార్జీల పేరుతో 5కిలోల కోత విధించి రైతులను తీవ్ర అన్యాయానికి గురిచేయడం సరికాదని అన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేయకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, లాల్‌నాయక్, మల్లేష్ నాయక్, వినోద్ రాథోడ్, గుండాల అంజయ్య, తిరుపతి గౌడ్, రెడ్డి శంకర్, వస్కుల సుదాకర్ , వెంకటేష్, దశరథనాయక్, ఎర్ర భిక్షపతి, సహదేవులు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి

త్రిపురారం,20మే,(ప్రభాతవార్త)



ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవల ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్ ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద కమ్యూనిటీ హెల్త్ -కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలల పటిష్టత,మౌలికవసతులు కల్పన పేదలకు అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవలపై నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు అవగాహన, నమ్మకం కలిగించడంతోపాటు మెరుగైన,నాణ్యమైన ఉచిత వైద్యసేవలను ఏఅందించేందుకు అందరూ సహకరించాలన్నారు. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జన్ ఆరోగ్యసమితి లక్ష్యాలకు అనుగుణంగా అందరూ పని చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనలో దాతలు ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి ధనావత్ భారతి, ఎంపిడివో అలివేలుమంగమ్మ, సిహెచ్ఓ తావునాయక్, ఏపిఎం అశోక్‌కుమార్, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ధనావత్ బాస్కర్ నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పునఃప్రతిష్ట ఎల్లమ్మ తల్లి ఉత్సవాలకు విరాళం

వలిగొండ, (ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఈ నెల 29,30,31న జూన్ 1వ తేదీన నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి (బొడ్రాయి) పునఃప్రతిష్ట శ్రీరేణుకా ఎల్లమ్మ జమదగ్నుల కళ్యాణ మహోత్సవానికి మండలంలోని ఆరూర్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు సీఎన్‌రెడ్డి తన వంతుగా రూ.1,51,116ల విరాళం శనివారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ శ్రీనివాస్, బందారపు లింగస్వామి, బంతిని సహదేవ్, కంకల కిష్టయ్య, గంగదారి రాములు, బోగారం దాసు, చిలుకముక్రి రాజు, ఆవుల భిక్షపతి, మెరుగు ప్రమోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10న లోక్ అదాలత్

భువనగిరి (ప్రభాతవార్త:



జూన్ నెల పదవ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారినికై తీసుకొనే చర్యలపై జిల్లాల న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయవాది వి.బాల భాస్కర్‌రావు, కార్యదర్శి కె.మురళి మోహన్ యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు యంత్రాంగముతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, అత్యధిక కేసుల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తులకు, పోలీసు వారికి తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూన్ రెండవ శనివారం 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, ఎసిపి వెంకట్‌రెడ్డి, యాదగిరిగుట్ట ఎసిపి నరసింహారెడ్డి, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

వలిగొండ, (ప్రభాతవార్త :



శనివారం వలిగొండ మండలంలో జిల్లా వ్యవసాయాధికారి అనురాధ వలిగొండ హెచ్ఏవో బీ.అంజనీదేవితో పాటు పలు విత్తనాలు, ఎరువుల మందుల విక్రయ షాపులతో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లతో మాట్లాడుతూ .. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, తప్పనిసరిగా రైతుకు బిల్ ఇవ్వాలని తెలిపారు. అలాగే పత్తి విత్తనాలు బీటీ 111 అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వలిగొండ, (ప్రభాతవార్త :



మండలంలోని ఎం.తుర్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాల 7వ తరగతి 2004 -2005 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మండలంలోని ఆరూర్‌లో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి స్మృతులను గుర్తుతెచ్చుకున్నారు. అనంతరం విద్యనేర్పిన గురువులకు శాలువా మెమోంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, విద్యార్థులు బట్టు సాయి, వెలిమినేటి రవి, బట్టు బాలస్వామి, బట్టు మచ్చేందర్, సంకబుడ్డి సైదులు, గంధమల్ల మహేష్, రాచమల్ల కృష్ణ, రజిత, కవిత, లావణ్య, నీలమ్మ, రాధిక, శ్రీలత, సరిత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

చండూరు,20మే,ప్రభాతవార్త:

ధళితబంధు విషయంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎమ్మార్పిఎస్ నాయకులను అవమాన పరిచేవిదంగా మాట్లాడారని తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పిఎస్ ఎస్టీ జిల్లా కోఆర్డినేటర్ ఇరిగి శ్రీశైలం మాదిగ డిమాండ్ చేశారు. శనివారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తిలో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజలకోసం పోరాడుతున్న నాయకులను అవమానపరుస్తున్నారని అన్నారు. అధికార మదం తగ్గించుకొని మాట్లాడకపోతే తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గాదరి కిషోర్ అవినీతి, అక్రమాలకు , చిల్లర రాజకీయాలకు రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్‌గా మారాడని, వీధిరౌడీలా ప్రవర్తిస్తున్నాడన్నారు.



నోరు అదుపులో పెట్టుకోవాలని, మాదిగలను అవమానించిన ఆయనకు వచ్చే ఎన్నికల్లో మాదిగలే రాజకీయ గోరి కడతారని హెచ్చరించారు. దళిత బంధు అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి గాదరి కిషోర్‌ను బిఆర్ఎస్ పార్టీనుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల ఇన్చార్జ్ నల్లగంటి రమేష్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు శంకర్ మాదిగ, ఇరిగి చరణ్‌మాదిగ, ఎంఎస్‌పి నాయకులు ఇరిగి మల్లయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి బలోపేతానికి కృషి చేయాలి: డాక్టర్ రాజు

మిర్యాలగూడ క్రైం, మే 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలో బహుజన సమాజ్‌పార్టీని బలోపేతం చేయాలని పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ జాడి రాజు అన్నారు. శనివారం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా పుట్టల దినేష్, ఇంచార్జిగా కుందారపు రమేష్, కోట క్రాంతికుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు రాజ్యాధికారం కల్పించడమే లక్ష్యంగా బిఎస్‌పి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సైదులు, రాష్ట్ర మహిళా కన్వీనర్ నిర్మల, జిల్లా ఇంచార్జి అదిమళ్ల గోవర్ధన్, జనరల్ సెక్రటరీ కత్తుల కాన్సిరాం, మహబూబ్‌నగర్ జోనల్ కన్వీనర్ ఇంద్రవెల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి

దేవరకొండ,20మే,ప్రభాతవార్త:



పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం మండలంలోని అంబటోనిగూడెం గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చందంపేట మండలం బిల్లింగ్ తండా గ్రామపంచాయితీ సీత్యాతండాకు చెందిన సబావత్ సర్య అంబటోనిగూడెం వద్ద గల తన వ్యవసాయ పొలంలో ఎప్పటిలాగే చెట్టుకింద ఎద్దులను కట్టేసి ఇంటికి వచ్చాడు. శనివారం సాయంత్రం ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగు పడి కాడెద్దు మృతి చెందింది. బాధిత రైతును అంబటోనిగూడెం సర్పంచ్ మాచర్ల అంజయనయ పరామర్శించి ఓదార్చారు. విత్తనాలు వేసే సమయంలో కాడెద్దు మృతిచెందడం బాధాకరమని అన్నారు. రైతు సర్య వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. సుమారు రూ.60వేల విలువగల ఎద్దు మృతి చెందడంతో తాను జీవనోపాది కోల్పోయానని రైతు బోరున విలపించడాడు. వ్యవసాయమే ఆధారంగా బతుకుతున్న తనకు ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందించి ఆదుకోవాలని రైతు సర్య కోరుతున్నారు.

## క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

త్రిపురారం,20మే,ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాలను ,సృజనాత్మతను వెలికి తీయడంతో పాటు దేహదారుఢ్యాన్ని ,స్నేహ బంధాలను పెంపొందించడానికి ఇలాంటి టోర్నమెంటులు దోహదం చేస్తాయని జెడ్‌పిటిసి ధనావత్ భారతి అన్నారు. మండలంలోని మాటూరు గ్రామంలో బంగారు మైసమ్మ తల్లి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్‌తో కలిసి ఆమె

ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనావత్ వెంకట్రామ్ నాయక్; ఉప సర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి

మిర్యాలగూడ అర్బన్, మే 20 ప్రభాతవార్త



టిడిపి అధ్వర్యంలో ఈనెల 22న నిర్వహిస్తున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలని పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణ గార్డెన్స్‌లో శత జయంతి ఉత్సవాలతో పాటు మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ పాల్గొంటారని, పార్టీ కుటుంబ సభ్యులు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసీరొద్దీన్‌బాబా, మచ్చా సైదులు, చవల వెంకటేశ్వర్లు, అనంతరాములు, రమేష్‌నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం ,నిర్లక్ష్యంపై విచారణ, రికార్డుల సీజ్


త్రిపురారం,20మే,ప్రభాతవార్త:



మండలంలోని కంపసాగర్ గ్రామ పంచాయితీ అభివృద్ధికి కేటాయించిన నిధుల దుర్వినియోగం ,సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై శనివారం స్థానిక గ్రామ పంచాయితీ అధికారి డి. ప్రతాప్ నాయక్ విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన రికార్డులను పరశీలించి, ఫిర్యాదులు, అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని విచారించి వారి వాంగూల్మలాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి నిధులు వినియోగంలో పారదర్శకత పాటించకపోవడం పట్ల, పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మార్చిలో జిల్లా పాలనాధికారి ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టే రికార్డులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, పంచాయితీ కార్యదర్శి ఆవుల మమత, సింగం, సైదయ్య, కొండ బాస్కర్, మేదరి సైదులు, అవిరెండ్ల అశోక్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం

చింతపల్లి,20మే,ప్రభాతవార్త:



కార్యకర్తలకు ఏ ఆపదవచ్చినా ఆదుకుంటామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండంలంలోని తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందె శంకర్‌రెడ్డి తండ్రి సందె రాములు దశదిన కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి పాల్గొని రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తీదేడు బిఆర్ఎస్ పార్టీ తరుపున 10వేల రూపాయలతో పాటు ఆయన వ్యక్తిగతంగా 5వేల రూపాయలు , మొత్తం 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శంకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్, రైతువిభాగం అధ్యక్షుడు మర్రు రామారావు, తీదేడు సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉలుపాల శేఖర్‌రెడ్డి ఉలుపాల పురుషోత్తంరెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, ఊరే జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్లో గుండెపోటుకు గురై వ్యక్తి మృతి

మిర్యాలగూడ క్రైం, మే 20 ప్రభాతవార్త



వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఓ వ్యక్తి గుండెపోటుకు గురికాగా, అత్యావసర పరిస్థితుల్లో ట్రైన్‌ను మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో నిలిపారు. బాధితున్ని పట్టణంలోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు పరిశీలిస్తే..సికింద్రబాద్ మీర్పేటకు చెందిన 72 సంవత్సరాల ప్రభాకర్ అనే వ్యక్తి తన మనవరాలు పుట్టువెంట్రుకల మొక్కు తీర్చేకునేందుకు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తిరుపతికి బయలుదేరారు. నల్లగొండ దాటిన తర్వాత గుండె నొప్పి వస్తుందని తెలుపగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో అత్యావసరంగా ట్రైన్‌ను నిలిపివేశారు. అప్పటికే ట్రైన్‌లో పలువురు ప్రయాణికులు ప్రభాకర్‌కు సిపిఅర్ చేసి హుటాహుటిన అంబులెన్స్‌లో మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. అసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రభాకర్ మృతి చెందారు.

# మున్సిపల్ అభివృద్ధి భూములను అమ్ముకున్న ఎమ్మెల్యే పైళ్ళ

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీమిత్ర వెంచర్‌ని బిజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ .. పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీమిత్ర వేంచర్ మరో వెంచర్‌లో 4 ఎకరాల 32 గుంటల భూమిని మున్సిపాలిటీకి కేటాయించిన 10 శాతం భూమిలోని 10వేల గజాల స్థలాన్ని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ప్రోద్భలంతో ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మరికొంత మంది అధికార పార్టీ నాయకులు అవకతవకలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుని ముక్కోవడం సిగ్గుచేటని నారాయణరెడ్డి విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సహకారంతో శ్రీమిత్ర వెంచర్‌ను 2006లో ఏర్పాటు చేసి 10 శాతం మున్సిపాలిటీకి కేటాయిస్తే ఆ భూమిని బై నెంబర్ వేసి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కలిసి అమ్ముకున్నారని, మున్సిపల్ భూములను కాపాడాల్సిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌లు భూములను అమ్ముకోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే మున్సిపల్‌కి కేటాయించిన పది శాతం భూమికి అధికారులు చుట్టూ పెన్సింగ్ వేయించి భూములను కాపాడాలని బీజేపీ తరుపున నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. అంతేకాకుండా పోచంపల్లి



పరిధిలో ఏర్పాటు అయిన అన్ని వెంచర్‌లో ఉన్న 10 శాతం భూములను అధికారులు పరిశీలించి హద్దులు ఏర్పాటు చేసి భూములను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సూరకంటి జ్యోతి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు మేకల చొక్కారెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, రాష్ట్ర చేనేత సెల్ ఎన్నం శివ, బీజేపీ నాయకులు బస్వాలింగం, నాయకులు ముద్దం సతీష్, చెరుకు వెంకటేష్, ముద్దం హరీష్, దబికార్ సాయేష్, రోహిత్, గణేష్, ఏలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి చెరువుకు తూమును ఏర్పాటు చేయాలి



భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూధాన్ పోచంపల్లి పట్టణ పరిధిలోని ఉన్న చెరువుకు వెంటనే తూమును ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు అన్నారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి చెరువును సందర్శించి మాట్లాడుతూ.. చెరువులో మట్టి తీసే క్రమంలో చెరువులో వచ్చే నీటిని కాలువల ద్వారా నేరుగా తూములో నుండి బయటకు పంపిస్తున్నారని, ఇప్పుడు చెరువులో మట్టి తీసిన తర్వాత కూడా నీరు యధావిధిగా నేరుగా బయటకు వెళుతుందని దాని ద్వారా రైతులు పొలాలు తడి ఆరే అవకాశం లేదని, దాని వల్ల రైతాంగం నష్టపోతుందని, వెంటనే ఈ పంట వేసే సమయం వరకు తూమును ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులు స్పందించి తూమును వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తీసిన మట్టి గుంతలను ఎక్కడెక్కడ వదిలేసారని దానివల్ల మత్స్యకారులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసిన గుంటలను పూర్తిగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, జగన్, అనిల్‌రెడ్డి, లక్ష్మయ్య, అలీ పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులు అక్రోలు తెలుసుకోవాలి

**-జిల్లా న్యాయమూర్తి బాల భాస్కరరావు**

భువనగిరి ప్రభాతవార్త:



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక సంక్షేమ శాఖ సిఎస్‌సి హెల్త్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరమైన హక్కులపై న్యాయ చైతన్య సదస్సు, ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయ మూరనఇత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ బాల భాస్కర్ ఆదేశాల మేరకు భువనగిరిలోని రిటైర్డ్ పెన్షనర్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి కార్యదర్శి, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కే.మురళీ మోహన్ మాట్లాడుతూ.. కార్మికుల శక్తి వారి శ్రమ దేశ అభివృద్ధికై కీలకపాత్ర వహిస్తుందని, దీనికై వారి సంక్షేమం కోసం ముఖ్యంగా అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం 2008 రూపొందించబడిందని, అసంఘటిత కార్మికుడు అనగా ఆధారిత కార్మికుడు లేదా వేతన కార్మికుడని, ఈ చట్టం ద్వారా వారికి హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకొని విధిగా గుర్తింపు కార్డులు పొందాలని, ఈ గుర్తింపు కార్డులు పొందినట్లయితే వారికి అందవలసిన ప్రయోజనాలు అన్నీ కూడా అందుతాయని తెలిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చట్టపరమైన సంక్షేమ పథకాల లబ్ధిని వారికి వివరించారు. అనంతరం కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా వివిధ వైద్య సేవలు డాక్టర్ సల్మాన్, వైద్య బృందం అందించారు. సిఎస్‌సి హెల్త్ సర్వీస్ క్యాంప్ కోఆర్డినేటర్ సుభాస్ చంద్రబోస్, వారి సిబ్బంది పూర్తి సేవలను అసంఘటిత కార్మికులకు ఈ కార్యక్రమం ద్వారా అందించారని, న్యాయమూర్తి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఇమ్రాన్, సిఐటియు నాయకులు మాయ కృష్ణ, పారా లీగల్ వాలంటీర్లు కె.వెంకటేశం, బి.రాంబాయి, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్, కార్యదర్శి జంపాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు మరింత పారదర్శకం:

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్రజా ఆరోగ్య సేవలో ప్రభుత్వం మరో ముందడుగు వేసి ఇక మీద వైద్య సవేలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తుందని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వైద్య సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించడానికి వైద్య సిబ్బందితోపాటు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలతో కలిసి సమన్వయంతో ముందడుగు వేసి జన ఆరోగ్య సమితి ఏర్పాటు చేసి ప్రజలకు మరింత సేవలు అందించాలని ప్రభుత్వం జన ఆరోగ్య సమితిలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. తుర్కపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు నాలుగు మాదాపూర్, పల్లెపహాడ్, వేల్పుపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గల పల్లె దావకానాల్లో జన ఆరోగ్య కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన అన్ని సేవా కార్యక్రమాలను కార్య నిర్వహణ, పథకాలను రూపొదించి చర్చించి, పరిష్కరించే విధంగా తుది నివేదికను సమర్పించుకున్నట్లు తెలిపారు. ప్రతి పల్లె దావకానాల్లో నెలలో ప్రతి మూడవ శనివారం ఈ సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ వాత్సవ్, డాక్టర్ రాహుల్‌కుమార్ గౌడ్, డాక్టర్ డి.రాహుల్, డాక్టర్ మౌనిక, సిహెచ్‌ఓ రాజయ్య, ఏఎన్ఎంలు కరీంబి, పద్మావతి, భాగ్యలక్ష్మి, పద్మ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాభిశిల పునఃప్రతిష్టా మహోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో శనివారం నాభిశిల పునఃప్రతిష్ట, దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ ఆస్థాన పురోహితుడు, సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు బ్రహ్మశ్రీ నరసింహ శర్మ పర్యవేక్షణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యావాచనం, దీక్ష ధారణ రుత్వి కరణం, రక్షాబంధనము, వాస్తు పర్యాగ్ని కరణం, యాగశాల ప్రవేశం, ప్రధాన దేవత ఆహ్వానం, ప్రధాన దేవత బింబ సంస్కారం, జలాదివాసం, సాయంత్రం దేవత విగ్రహ గ్రామ ఊరేగింపు, బలిహరణ, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హవనం, ప్రదోష పూజ, క్షీరాధివాసం, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత చంద్రరెడ్డి, పోషమ్మ, మల్లేష్, కేతమ్మ, నర్సమ్మ బొందయ్య, కృష్ణ, చంద్రయ్య, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, రాజయ్య, రామ్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య, విష్ణు, శ్రీనివాస్, గణేష్, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్‌రెడ్డిని ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ శనివారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పి.నమ్మయ్య, ఎమ్మెస్ఎఫ్ నాయకులు కొమ్ము వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థిని అభినందించిన హెచ్ఎం మల్లెమాల

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని మాదోత్ శిరీష నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ 2022-23 విద్యా సంవత్సరానికి ఎంపికకాగా ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.మల్లె మాల, ఉపాధ్యాయిని ఎం.మాధవిలు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినికి నెలకి రూ.1000 చొప్పున సంవత్సరానికి రూ.12వేలు పదవ తరగతి వరకు ఖాతాలో జమ చేయబడుతుందన్నారు. ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివినట్లయితే ఆ రెండు సంవత్సరాలకు కూడా స్కాలర్షిప్ వర్తిస్తుందని మల్లెమాల చెప్పారు.

# లక్ష్మక్కపల్లిలో దళితబంధు యూనిట్లను పరిశీలించిన జిల్లా అధికారి

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో దళిత బంధు యూనిట్లను ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి శ్యాంసుందర్ శనివారం పరిశీలించారు. లబ్దిదారుల యూనిట్ల వద్దకు నేరుగా వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈఓ వెంట ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు, జిల్లా కార్యాలయ ఉద్యోగి భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కర్ణాటక ఫలితాలు పునరావృతమవుతాయి

### మాజీ సిఎల్పీ నేత కె. జానారెడ్డి

*నాగార్జునసాగర్, మే 20, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో కర్ణాటక ఫలితాలు పునరావృతమవుతాయని మాజీ సిఎల్పీ నేత కె. జానారెడ్డి అన్నారు. శనివారం నాగార్జునసాగర్‌లో తన నివాసంలో శాఖాపురం మాజీ సర్పంచి వంశిచంద్ర టిఆర్ఎస్ పార్టీ నుండి తన అనుచరులతో జన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని టిఆర్ఎస్ పార్టీలో పదేళ్ళలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రైతులకు రుణమాఫీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. టిఆర్ఎస్ నుంచి మాజీ సర్పంచి వంశీ చంద్ర జానకిరామ్ నిడమనూరు నుంచి కోలాశ్యామ్ రసీద్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవానికి దేవేందర్ నాయక్‌కు ఆహ్వానం



*చింతపల్లి,20మే,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం పికె మల్లేపల్లి గ్రామంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మించిన కాటమయ్య దేవాలయ ప్రారంభోత్సవానికి ఆలయ నిర్వాహకులు ఆవుల రమేష్ ఆధ్వర్యంలో శనివారం దేవరకొండ మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్‌ను కలిసి గౌరవ అతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూతెలంగాణలోని జనాపద వీరుల జీవితాలు ,ఆయా కులాల విశిష్టతను తెలిపే చరిత్రలు ఉన్నాయని, అలాంటివాటిలో కాటమయ్య చరిత్ర ఎంతో వైశిష్టం కలినదని,నేటి సమాజం ఆయన చరిత్రను తప్పక తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి పందుల శ్రీను,జెల్ల శ్రీను,జెల్ల అబ్బయ్య, బాడిగ అంజయ్య, పోలె నరేష్, అనిమళ్ల లాభన్,యువజన నాయకులు,ఎనిమల్ల రమేష్, చింతకుంట్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మిడియట్‌లో ప్రతిభ కనబరిచిన చరిత్ర

*దేవరకొండ,20మే,ప్రభాతవార్త:*

ఇంటర్మిడియట్ ద్వితీయ సంవత్సరంలో దేవరకొండ పట్టణం గాంధీ బజారుకు చెందిన బొడ్డుపల్లి చిరిత్ర 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలవడం గర్వకారణమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్అన్నారు. శనివారం పట్టణంలోని విద్యార్థిని చరిత్రను ఆమె తల్లిదండ్రుల సమక్షంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించడం సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తితో పై చదువుల్లో మరెన్నో ర్యాంకులు సాధించాలని, లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘం తరుపున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి , బిసి సంక్షేమ సంఘం నాయకులు చొల్లేటి బాస్కరాచారి, ఎన్ఎన్ చారి, నేతల వెంకటేష్, రాచమల్ల నాగయ్య,భీష్మచారి, లింగంపల్లి మధు, వాల్డాస్ రవి తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఎస్సైని ఆహ్వానించిన దేవస్థానం కమిటీ

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శనివారం ఆలయ కమిటీ సభ్యులు, రాజాపేట ఎస్సై సుధాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐని ఆలయ కమిటీ సభ్యులు చేనేత శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ శనివారం రోజున ఉదయం 11 గంటలకు అత్యంత వైభవముగా జరిగే శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఎస్ఐని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, కటకం పెద్ద వెంకటేశం, గుజ్జ రామచంద్రం, బూరెల శ్రీనివాస్, సామల పరమేష్‌లు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*



మండలంలోని సోమరం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో వాటర్ క్యాన్లు పంపిణీ శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు భూపతి యాదగిరి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, నాగపురి సదానందం, రంగ నరేష్, రంగ ఆంజనేయులు, ఎండి మద్దుమ్, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్ రెడ్డి, జంగా యాదగిరి, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్, గ్రామ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెద్దవూర, మే 20 ప్రభాతవార్త:*



పెద్దవూర మండలం చింతపల్లి తండా గ్రామానికి చెందిన జటావత్ జగన్‌నాయక్ ఇటీవల మరణించిన విషయాన్ని గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి తెలియజేసి ఆర్థిక ఇబ్బంది పడుతున్న విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్‌కు తెలియజేయడంతో వారు వెంటనే 100కెజీల బియ్యాన్ని సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేందర్‌నాయక్, మెండె సాంబయ్య, జానపాటి సైదులు, ఐతబోయిన వెంకన్న గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## పిడుగు పడి గేదె మృతి

*పెద్దవూర, మే 20 ప్రభాతవార్త:*



పిడుగు పడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని గేమ్యానాయక్ గ్రామపంచాయతీ జగ్రాం తండాలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రమావత్ హరి అనే రైతు రూ.80వేల విలువ చేసే గేదె పిడుగు పడటంతో చనిపోవడం జరిగిందని తెలిపారు.

## కుల వృత్తిదారులకు ఆర్థిక సహాయం ప్రకటించడం హర్షనీయం

*చండూరు,20మే,ప్రభాతవార్త:*



కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం హర్షనీయం అని మేదరి కులవృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి జుర్రిగల వెంకన్న అన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి వర్గాలు అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. బిసిలలో సబ్బండ వర్గాలవారు దీని ద్వారా అభివృద్ధి చెందుతారని , బిసికులాలన్ని ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి - ఎంపిపి

*నార్కట్‌పల్లి, మే 20 ప్రభాతవార్త*



ఎన్నో ఏళ్ళుగా మండల వాసుల కలగా మిగిలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటును నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య రాష్ట్ర మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిల సహకారంతో ఏర్పాటు చేయించినందున ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డిడ నరేందర్ రెడ్డి మండల మరిము చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలను కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన చేంబర్లో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్‌తో కలిసి కళాశాల కరపత్రాన్ని ఆ విష్కరించి మాట్లాడారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి కావలసిన అన్ని సౌకర్యాలతో అన్ని హంగులతో మండల కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు అయ్యిందని, ఈ విద్యాస ంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆన అన్నారు. ఎంపిసి, బైపిసి, హెచ్ఈసి, సిఈసి లతో పాటు ఒకేషనల్ కోర్సులు ఎం ఎల్‌టి, ఎంపిహెచ్ బద్ద్యు కోర్సులు, విశాలమైన మైదానంలో క్రీడలు, సాస్కృతిక కారర్యక్రమాల నిర్వహణ, ఎంసెట్, నీట్ లలో రానించే విధంగా వ్యక్తిత్వ వికాపం, కమ్యునికేషన్ స్కిల్స్ పెంపొందే విధంగా తరగతులు నిర్వహించేందుకు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కాలర్‌షిప్ సౌకర్యాలు ఉంటాయని ఆయన అన్నారు. వేరే ప్రాంతాలకు వెళ్ళి వ్యయప్రయాసలకోర్చకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మంచి విద్యను అందరూ పొందాలని ఆయన కోరారు.

# గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీటిసి

కట్టంగూర్, మే 20 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవుల కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని అయిటిపాములలో గొర్రెల,మేకల పెంపకందారులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సిఎం కెసిఆర్ యాదవుల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో యాదవులంతా పార్టీలకతీతంగా బిఆర్ఎస్‌కు మద్దతు పలకాలని, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిటిసి బెల్లి



మహాలక్ష్మిసుధాకర్, పెద్దఎత్తున యాదవ కులస్తులు, గొర్రెల,మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

# జన ఆరోగ్య సమితి అవగాహన

## జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

తిప్పర్తి, మే20, (ప్రభాతవార్త):

జన ఆరోగ్య సమితి అవగాహన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి విజయలక్ష్మి లింగారావు ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమానికి మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్ ప్రజా ప్రతినిధులకు విలేకరులకు గ్రామపంచాయితీ సిబ్బందికి సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి గుండె ఆరోగ్యం ఎంతో అవసరం గుండెకు సంబంధించిన సమస్యలు ఎదుర్కోవడం హార్ట్ ఎటాక్‌ను ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువ శాతం మంది ఎదుర్కొంటున్నారని కాబట్టి ముందుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకోవాలని సూచించారు. దాంతోపాటు సరైన జీవన విధానం ఆరోగ్యకరమైన ఆహారం క్రమంగా చేయడం వంటివి చేయాలని అన్నారు. ఎప్పుడైతే గుండెనొప్పి వస్తుందో అప్పుడు ఎవరు ఏమి చేయలేరు మరి అలాంటి పరిస్థితుల్లో కూడా ఫస్ట్ ఎయిడ్ తెలిసి ఉండాలని అన్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులలో ఎవ్వరికైనా మీరు సాయం అందించి



ప్రాణాలు కాపాడవచ్చు. అంతేకాక ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఇటీవల కంటి వెలుగు కార్యక్రమం గత రెండు నెలలుగా మండలంలో అన్ని గ్రామాలలో కొంత మంది ఆపరేషన్లు ఉన్నవారిని జిల్లా కేంద్రానికి తరలించేందుకు వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వాహనాన్ని ఏర్పాటు తన సొంత ఖర్చులతో చేస్తానని అన్నారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసిన సిబ్బందిని హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ జాకటి మోషె, నలపరాజు శ్రీనివాస్, గులాం రబ్బాని, డాక్టర్ అరుణ, హోమియోపతి సిహెచ్ఓ వి. సోమయ్య, ఏ. శేషాద్రి, శ్రీనివాస్, అలివేలు మంగమ్మ, అనిల్‌కుమార్, పార్వతి, మాధవి, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కట్టంగూర్, మే 20 (ప్రభాతవార్త)

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి సూచించారు. శనివారం మండలంలోని ఈదులూరు ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఆయన ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా డిఈఓ. ఆయా పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి పలు సలహాలు,సూచనలను అందజేశారు. ఆయా పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణాలను మే 31వరకు పూర్తి చేయాలని ఎస్ఎంసి కమిటీలను ఆదేశించారు. ఈదులూరులో సినీ నిర్మాణత రాజమౌళి నిర్మిస్తున్నటువంటి భవన నిర్మాణాన్ని కూడా పరిశీలించి విద్యావ్యవస్థని ప్రతిష్ట చేయడం కోసం ఇలాంటి భవన నిర్మాణాలకి ముందుకొచ్చినటువంటి రాజమౌళి గారి కుటుంబాన్ని అభినందించారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి విద్యా దేవాలయాల్ని నిర్మాణం కోసం విద్యను ప్రతిష్ట చేయడం కోసం సహకరించాలని వారన్నారు. అనంతరం



మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మండలవ్యాప్తంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, మండల విద్యాధికారి మేక నాగయ్య, ఈదులూరు సర్పంచి అయితగోని నారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లయన్స్‌క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

నకిరేకల్, మే 20, (ప్రభాతవార్త):

లయన్స్ క్లబ్ నవ్య మరియు లైన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో వృద్ధ మహిళ షుగర్ వ్యాధి వల్ల తన కాలును కోల్పోయిన సందర్భంగా సికింద్రాబాద్ లయన్స్‌క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ డిస్టిక్ చైర్‌పర్సన్ ఫర్ ఆర్టిఫిషియల్ లింబ్స్ లైన్ కిషోర్ చాట్రియ మరియు పూజా చాట్రియాల సహకారంతో కృత్రిమ కాలును అందించనైనది. ఇందుకు గాను 2023 24 లయని స్టిక్ సంవత్సరానికి జోన్ చైర్ పర్సన్‌గా ఎన్నుకోబడిన లయన్ రావిరాల అశోక్ సంధానకర్తగా వ్యవహరించి ఆ నిరుపేద కుటుంబానికి సికింద్రాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృత్రిమ కాలును అమర్చడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. అట్టి కుంటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనుటకు లయన్స్‌క్లబ్ నవ్య అధ్యక్షురాలు ఎంజెఎఫ్ లయన్ బొల్లం శోభా కృష్ణమూర్తి రూ. 1116లు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే లైన్స్‌క్లబ్ నకిరేకల్ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి ప్రభాకర్‌రావు, సెక్రటరీ సూర్య చంద్రరావులు జోన్ చైర్‌పర్సన్ రావిరాల అశోక్‌లు ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్స్ ఎంజెఎఫ్ లయన్ బొల్లం కృష్ణమూర్తి, ఎంజెఎఫ్ లయన్ నెమరుగమ్ముల రామ్మోహన్‌రావు, ఎంజెఎఫ్ లయన్ నెమరుగముల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కేతేపల్లి, మే 20, (ప్రభాతవార్త):

జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జియంఆర్ ఉద్యోగి రమేష్, మెయింటెనెన్స్ మేనేజర్ సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, శివకుమార్, రవితేజ, నాగకృష్ణ, జ్ఞానేంద్రసింగ్, శ్రీనివాస్ కుమార్, చంద్రశేకర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 400కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

# ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు

కొండమల్లేపల్లి, మే 20 (ప్రభాతవార్త)



స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదివిన 13మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ మెరిట్‌స్కాలర్‌షిప్) జాతీయ స్థాయి ఉపకార వేతనాలను ఎంపికైనారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 257మంది విద్యార్థులలో 70మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వారిలో 13మంది ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ; ఎన్ఎంఎంఎస్ ఇన్‌చార్జి సైదానాయక్ ప్రత్యేక చొరవతో తాము విజయం సాధించినట్లు ఎంపికైన విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ, కొర్ర లోక్యానాయక్, నల్లా నర్సింహా, దేవి తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై రైతులు ధర్నా

కొండమల్లేపల్లి, మే 20 (ప్రభాతవార్త)



మండలంలోని చిన్నఅడిశర్లపల్లి సమీపంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీల కొరత వల్ల ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం నెలకొంది. దీంతో విసుగు చెందిన పలువురు రైతులు శనివారం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్-సాగర్ రహదారిపై వాహనాలను ఆపి ధర్నా నిర్వహించారు. దీంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచి ట్రాఫిక్ స్తంభించింది. అధికారులు వచ్చి తమకు హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించమని రైతులు రోడ్డుపై వాహనాలను అడ్డంగా నిలబడ్డారు. దీంతో సమాచారం తెలుసుకున్న సిటిసిఎస్ శ్రీనివాసులు ధర్నా వద్దకు చేరుకుని అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా కొనుగోళ్లు జరిగేలా చేస్తానని తెలపడంతో రైతులు ధర్నా విరమించారు.

# మీడియాపై అవినాష్‌రెడ్డి అనుచరుల దాడిపై ఖండన

డిండి, మే 19 (ప్రభాతవార్త)

వార్త కవరేజ్ చేస్తున్న మీడియాపై దాడి చేసిన కడప ఎంపి వై.ఎస్.అవినాష్‌రెడ్డి అనుచరులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియూడబ్ల్యూజె 143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీరామదాసు మధుసూదనాచారి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ న్యూస్ కవరేజ్ చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేసి కెమెరాలు లాక్కొని మీడియా వాహనాలు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అవినాష్ రెడ్డి వాహనాన్ని అనుసరిస్తున్న మీడియా సిబ్బందిపై అవినాష్‌రెడ్డి అనుచరులు దౌర్జన్యం చేసి దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని వారు కోరారు.

## ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత మీకోసం కార్యక్రమంలో సిఐ మొగిలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని ఎల్లారెడ్డిపేట సిఐ మొగిలి అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు శనివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..ప్రజలకోసమే పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపించిన నేరస్తులు షెల్టర్ తీసుకొని ఉన్నా తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు యువత పాల్పడకూడదని, చెడు అలవాట్లకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో గంజాయి మూలలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనన్నారు. అలాంటిది ఏదైన ఉన్నచో పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు బద్రత, ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ప్రజలు తమ వ్యక్తి గత బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో వచ్చే



ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసిలను అప్‌డేట్ చేయాలని వచ్చే మెసెజ్‌లకు స్పందించకూడదన్నఆరు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930టోల్‌ఫ్రీ నంబర్‌కు డైయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్, ఏఎస్సై ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి రాజేందర్, హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రైతు బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*

ఈనెల 22న జిల్లా వ్యాప్తంగా రైతులు చేపట్టబోయే బంద్ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన వరిధాన్యాన్ని తప్ప తాలు పేరిట ఐదు కిలోల పైన తరుగు రైతుల వద్ద నుండి కోత విధించి రైతులను ఆర్థికంగా నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రైతులు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న బంద్‌కు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులంతా మద్దతు తెలిపి బంద్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, గంగోని బాలయ్య, చెన్నూరు శివకుమార్, అందె మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయానికి ఆర్థిక సాయం అందజేత

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

మండలంలోని కొత్తదాంరాజ్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నల్ల పోచమ్మ దేవాలయానికి తమ వంతు సాయంగా కొత్తదాంరాజ్ పల్లి గ్రామ నాయకులు రూ.31,116 నిధులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, సురకంటి కమలాకర్, గజ్జి రాజరెడ్డి, గడ్డం నరేష్, నేవూరి శ్రీధర్, బద్దం చందు, మరిపెల్లి నర్సయ్య, బెజ్జారపు సంతోష్, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన గ్రామ దేవతల మొదటి వార్షికోత్సవం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామాల్లో గత సంవత్సరం గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట జరిగింది. శనివారం మొదటి వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ అభ ఆంజనేయస్వామి ఆలయం ముందు హోమాలు జరిపి గ్రామ దేవతలకు పోచమ్మ ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొని పోచమ్మ బోనాన్ని ఎత్తుకొని పోచమ్మ గుడికి వెళ్లి గుడి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉషన్నపల్లి గ్రామ ప్రజలను గ్రామదేవతలు పోచమ్మతల్లి చల్లగా చూసి వారిని కాపాడాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలలో స్థానిక సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,స్థానిక ఎంపిటిసి కదురు మానస పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిద రామయ్య, ముస్కు మల్లారెడ్డి,ముస్కు



రాములు,ముసుకు సతీష్,ఆవుల రాములు,వేద పండితులు అంబరీ శర్మ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎరువుల దుకాణదారులు నకిలీ విత్తనాలు నకిలీ మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల టాస్క్ టీం వ్యవసాయ అధికారి ఉమాపతి,జూలపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణలు తనిఖీ చేశారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని రాఘవేంద్ర సాయి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలపై ఆరా తీసి దుకాణదారుల స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు దుకాణాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలను అమ్ముతే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## జన ఆరోగ్య కమిటీలు ఏర్పాటు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జన ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డి తెలిపారు. శనివారం జూలపల్లి వడ్కా పూర్,వెంకట్రావు పల్లి,తెలుకుంట,పెద్దాపూర్ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సబ్ సెంటర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌గా పరిగణలోకి వస్తుందని తెలిపారు. సబ్ సెంటర్లలో చైర్‌పర్సన్‌గా సర్పంచులు పిహెచ్సిలో చైర్‌పర్సన్‌గా ఎంపీపీ ఉంటారని జెఎస్ కమిటీలలో తహసీల్దార్ మండలాల అభివృద్ధి అధికారి ఉపాధ్యాయులు ఐసీడీస్ సూపర్వైజర్లు వైకెపి మెంబర్స్ ఏఎన్ఎం ఆశాలు కమ్యూనిటీ మెంబర్లు గా ఉంటారని ఆయన తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రతినెల మూడో శనివారం



సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందుతున్న తీరుపై పరిశీలిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుమట్ల రమాదేవి లతో పాటు వైద్యాధికారులు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు.శనివారం జగిత్యాల జిల్లా బీర్‌పూర్, తాళ్లధర్మారం,తుగూర్,ధర్మపురి,జైనలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బిఎస్ లత సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల తీరు పరిశీలించారు.కొనుగోలు కేంద్రానికి ధాన్యంను తీసుకువచ్చిన కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే లోడింగ్ రైస్ మిల్లులకు తరలించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్యం పకడ్బందీగా అమలు చేయాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులను ఆదేశించారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామ పంచాయతీని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల పరిశుభ్రత,డ్రైనేజి పూడిక తీతపనులు,మురికి కాల్వలలోని దోమల నివారణ,పిచ్చి మొక్కల నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీలోని ఎస్ఎస్‌జి మహిళలు,అంగన్వాడీ మహిళలు,ఆశా వర్కర్లుతో,గ్రామ పెద్దలతో సమన్వయం చేసుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించి గ్రామ పంచాయతీ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రత కూడా సాధ్యమవుతుందని ఆమె అన్నారు.చెత్త వేసేటప్పుడు తడిచెత్త,పొడిచెత్త రెండు వేరు వేరుగా చేసి ట్రాక్టర్లో వేయాలని,అలాగే ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆశావర్కర్లు,అంగన్వాడీ మహిళలతో,ఎఎన్ఎంలతో సిజేరియన్ లేకుండా గర్భిణీలకు సాధారణ డెలివరీలు,అయ్యే విధంగా



ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అదే విధంగా కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారు విధిగా కళ్లజోడు వాడాలని కలెక్టర్ సూచించారు.ఎండ ఎక్కువగా ఉన్నందున వృద్ధులు,చిన్నపిల్లలు బయట తిరగకూడదని,వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధించిన జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా బృహత్ పల్లె ప్రకృతి వనం జాడేది

## ...అక్రమార్కుల కబ్జాలో బృహత్ పల్లె ప్రకృతి వనం భూమి



చింతపల్లి,20మే,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్లాదంకోసం ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయిస్తుంది. పల్లె ప్రజలకు అందుబాటులో ఉండి ఆహ్లాదభరితమైన వాతావరణాన్ని అందించేందుకు ఏర్పాటు చేయాల్సిన పల్లె ప్రకృతి వనాలు అధికారుల నిర్లక్ష్యంతో ఏండ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోవడంలేదు. చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన బృహత్ పల్లె ప్రకృతివనం జాడకైనా కానరావడంలేదని ఇట్టి విషయంపై అధికారుల నిర్లక్ష్యధోరణి కొట్టొచ్చినట్లు కనబడుతోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి గ్రామంలో 155 సర్వే నెంబర్‌లో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ 5ఎకరాల భూమిని మండల కేంద్రంలో బృహత్ పల్లె ప్రకృతి వనానికి కేటాయించడం జరిగింది. అట్టి భూమి చింతపల్లి గట్టుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూమి. కాగా దానిపై అక్రమార్కులు గత 2సంవత్సరాలుగా అక్రమంగా కబ్జాలోకి తీసుకున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. భూమి ఆక్రమణలకు గురి అవుతున్నా గ్రామ పంచాయితీ అధికారులు ,మండల రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు నోచుకోకుండా పోతుంది. కబ్జా విషయంలో ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా రెవెన్యూ అధికారులు స్పందించకపోకపోవడంతో అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికీ కనీసం రెవెన్యూ అధికారులు కబ్జాకు గురైన భూమిని పరిశీలించకపోవడం, కలెక్టర్ ఆదేశాలు బేకాతరు చేస్తుండటంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇట్టి విషయంపై తహసీల్దార్ విశాలాక్షి వివరణ:**

ఇట్టి భూమి విషయం కొంత కాలంగా వేరే వ్యక్తుల ఆక్రమణలో ఉన్నందున గ్రామ పంచాయితీవారు పనులు నిర్వహిస్తుంగా, కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని స్థానిక సర్పంచ్ ద్వారా మాకు సమాచారం అందింది. పోలీస్ ప్రొటెక్షన్ తీసుకుంటున్నాం. సోమవారంనుండి పల్లె ప్రకృతి వనం పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల కేంద్రంలో బృహత్ పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. గత 2సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారులను అడుగుతున్నప్పటికీ స్పందనలేదు. గత రెండు రోజుల క్రితం అట్టి భూమి వద్దకు పనుల నిమిత్తం జెసిబిని పంపగా ఆ భూమిపై కబ్జాలో ఉన్నకొందరు వ్యక్తులు మమ్మల్ని అడ్డుకోవడం జరిగింది, ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో పనులను నిలిపివేయడం జరిగింది. రెవెన్యూ అధికారులు బృహత్ పల్లె ప్రకృతివనం భూమిని ఎప్పుడు మాకు అప్పగిస్తే ప్పుడు త్వరితగతిన మా పనులు ప్రారంభిస్తాం.

# గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉద్యమిద్దాం

కేతేపల్లి, మే 20, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో ఉపాధి పనులను పరిశీలించి మే 25న జరిగే సదస్సును జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీనే నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నది. అదే విధంగా పట్టణాలకు ఆనుకొని ఉన్నటువంటి గ్రామాలను కార్పొరేషన్ల పేరుతో పట్టణాల్లో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు ఉపాధి పనులు పెట్టకుండా నిలిపివేయడం జరిగింది. ఇది వ్యవసాయ కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఉపాధి హామీచట్టంపై సమితి తల్లి ప్రేమను వెనక్కి తీసుకొని ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి నిరుపేదలైనటువంటి కూలీలకు జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించి పనులు పెంచి రోజుకు 600లు కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పని ప్రదేశంలో కూలీల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొండ్రు ఎల్లయ్య, తూముల మణమ్మ, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి లూర్దు మారయ్య, దుర్గయ్య, రజిత, వసంత కనకమ్మ, సరిత గారలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

డిండి, మే 20 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం టి.గౌరారం వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించారు. శనివారం అకస్మాత్తుగా కురిసిన వర్షం కారణంగా మార్కెట్ యార్డులో నిలువ ఉంచిన ధాన్యం తడిసిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా ఇప్పటికే నష్టపోయిన రైతులను కొనుగోళ్లలో జాప్యం కారణంగా మరింత నష్టపోయే విధంగా చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. వర్షాకాలం మరో పంట వేసే సమయంలో పొలం దగ్గర ఉండాలో లేక కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాలో అర్థం కాక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందన్నారు. వర్షం వస్తే ధాన్యం పై కప్పడానికి పరదాలు కూడా లేవన్నారు. మార్కెట్‌లో ధాన్యం తూకం వేశాక ట్రాన్స్‌పోర్టు కొరతతో మాయిశ్చర్ అయిన ధాన్యం కూడా కొనుగోలు కేంద్రాల్లోనే నిలిచిపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయిశ్చర్ వచ్చినా కూడా ధాన్యం కొనడం లేదని మళ్లీ వర్షం పడే అవకాశం ఉన్నందున రెండు రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని అధికారులను కోరారు. దీంతో మండల తహశీల్దార్ కుందేటి చంద్రశేఖర్ ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడి రాస్తారోకోను విరమించారు. అనంతరం తహశీల్దార్ చొరవతో ట్రాక్టర్ల ద్వారా మాయిశ్చర్ అయిన ధాన్యం మిల్లులకు తరలించారు.

# పర్యావరణ హిత జీవనశైలిపై అవగాహణ

బీబీనగర్, మే 20 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో పర్యావరణ హిత జీవన శైలిపై శనివారం అవగాహన నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలను ప్రజలకు పంపిణీ చేసిన తర్వాత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి జోజప్ప, ఎంపిఓ దినకర్, సర్పంచు బొక్క వసుమతి, పంచాయతీ కార్యదర్శి పంజాల బాలలక్ష్మి, ఉప సర్పంచు కందాడి కొండల్‌రెడ్డి, ఎపిఎం శ్రీనివాస్, సిసి శ్రీలత, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# కార్యాలయం ఒక చోట - విధుల నిర్వహణ మరో చోట

## నిరుపయోగంగా భవనం పట్టించుకోని అధికారులు

నడిగూడెం, మే 20 ప్రభాతవార్త

ప్రతి ప్రభుత వ్ కార్యాలయానికి పక్కా భవనం ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. అద్దె భవనాల్లో చాలీ చాలని సౌకర్యాలతో ఉద్యోగులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో మండల కేంద్రాల్లో సైతం వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించారు. మండల కేంద్రమైన నడిగూడెంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా సిబ్బంది విధులు నిర్వహించేందుకు స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించారు. 2013, జూన్ 22న అప్పటి కేంద్ర మంత్రి పల్లంరాజు భవనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం రూ. 25 లక్షలు మంజూరు చేయగా స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో ఒక భాగం ఈజీఎస్ సిబ్బంది కార్యాలయ విధుల నిర్వహణకు కేటాయించగా మరో భాగం ఇందిరా క్రాంతి పథకం సిబ్బంది విధులు నిర్వహించేందుకు కేటాయించారు. అయితే ఐకెపి సిబ్బంది స్త్రీ శక్తి భవనాన్ని వినియోగించుకుంటుంది. కానీ ఈజీఎస్ సిబ్బంది మాత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏళ్ల తరబడి విధులను నిర్వహిస్తున్నారు. దీంతో ఈజీఎస్ సిబ్బందికి కేటాయించిన భవనం అధా వ్న్న స్థితికి చేరింది. నిరుపయోగంగా ఉంది. లోపలి భాగంలో పలుచోట్ల గోడలకు పగుళ్లు వచ్చాయి. కొంత మేరకు ఫ్లోరింగ్ దెబ్బతిన్నది. భవనం నిర్మించిన తరువాత ఒక స ంవత్సరం మాత్రమే ఈజీఎస్ సిబ్బంది అక్కడ విధులను నిర వ్హించినట్లు తెలుస్తుంది. స్త్రీ శక్తి భవనం నిర్మించక ముందు ఈజీఎస్ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించారంటే అర్థముంది. భవనం నిర్మించిన తరువాత కూడా ఎందుకు మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం సిబ్బంది చాలీచాలని సౌకర్యాలు, ఇరుకు గదుల నడుమ విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై కొద్ది రోజులుగా చర్చనీయాంశమైంది. ఉక్కపోతతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కూడా పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుతుంది. భవనం ముందు కంపచెట్లు గుబురుగా పెరిగాయి. విషపురుగులు సంచరిస్తున్నాయి. జిల్లా అధికారులైనా ఈ విషయంపై దృష్టిసారించి నిరుపయోగంగా ఉన్న



భవనాన్ని వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈజీఎస్ సిబ్బంది స్త్రీ శక్తి భవనంలో విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నడిగూడెం మండల ఈజీఎస్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులు తొలగాలంటే అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.